# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :103 ఆదివారం 01-03-2026 పేజీలు : 12 వెల : 2/-




# బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.

# 21 మంది సజీవదహనం!

: కాకినాడ జిల్లా బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడుకు 21 మంది ఆహుతయ్యారు. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో నేడు (శనివారం) మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. వేట్లపాలెం, జి.మేడపాడు మధ్య పంట పొలాల్లో బాణసంచా తయారు చేస్తున్నారు. అడపా నాని అనే వ్యక్తి పొలాల్లో చదును చేసి బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు.




వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ 25 నుంచి 30 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. ఇవాళ కూడా అధిక సంఖ్యలో మహిళలు బాణసంచా తయారీలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యాహ్నం తర్వాత బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. దాదాపు గంటకుపైగా పేలుళ్లు కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు.

పేలుళ్లు సంభవించినప్పుడు భూకంపం వచ్చినంతగా శబ్దం విన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుళ్ల కారణంగా చుట్టుపక్కల గ్రామాలు భయాందోళనకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగ అలుముకుంది. స్థానికులు పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకునే సరికి చాలామంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. ఘటనా స్థలం వద్ద బీతావహంగా పరిస్థితి : పేలుళ్ల ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొలాల మధ్య బాణసంచా తయారీ కేంద్రం ఉండటంతో అక్కడికి ఫైర్ ఇంజిన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరిపొలాలు బురదమయంగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఫలితంగా చాలా సేపటి వరకు పేలుళ్లు కొనసాగాయి. ఘటనా స్థలం వద్ద పరిస్థితి బీతావహంగా ఉంది. మంటల్లో కాలిపోయి తీవ్రంగా గాయపడ్డ బాధితులను అతికష్టం మీద స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

మిగతా 2లో

# సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం.

- 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం
- రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- 21,800 మందికి పైగా కొత్త ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ
- 'ఇకపై హార్డ్‌వేర్ రంగంలోనూ భారత్ సత్తా'- సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ




సర్వైకల్ క్యాన్సర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నిర్మూలించే లక్ష్యంతో 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం రూపొందించిన హెచ్‌పీవీ (హ్యూ౦) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని సమక్షంలో పలువురు పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేశారు. అనంతరం మోదీ వారితో ముచ్చటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. నివారణ ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొంది. రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కిషన్‌గఢ్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో జైపూర్-బండికుయ్ ఎక్స్‌ప్రెస్‌వే, అమృత్‌సర్-జామ్‌నగర్ ఎకనామిక్ కారిడార్‌లోని ఓ భాగాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే జోధ్‌పూర్‌లో ట్రాఫిక్

మిగతా 2లో

# ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి మృతి!

- ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి మృతి చెందినట్లు రాయిటర్స్ కథనం
- ఐఆర్‌జీసీ కమాండర్ మొహమ్మద్ పాక్‌పూర్ కూడా మరణించినట్లు ప్రచారం
- ఈ వార్తలను ఖండించిన ఇరాన్ ఆర్మీ వర్గాలు
- మధ్యప్రాచ్యంలో మరోసారి భగ్గుమన్న ఉద్రిక్తతలు

మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. శనివారం ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నసిర్‌జాదే (అమీర్ హతామీ), ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ మొహమ్మద్ పాక్‌పూర్ మరణించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ సంచలన కథనాన్ని వెలువరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఈ ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు మూడు వేర్వేరు వనరుల ద్వారా తమకు సమాచారం అందినట్లు రాయిటర్స్ పేర్కొంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై భారీ ఎత్తున ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు దేశంలోని అనేక నగరాల్లో వరుస పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. ప్రధానంగా ఇరాన్‌లోని అత్యున్నత స్థాయి మిలిటరీ, రాజకీయ నాయకులే లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు కనిపిస్తోంది. అయితే, ఈ మరణాలపై ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.





# జలమండలికి శారదా పీఠం భూముల కేటాయింపు...

- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- పీఠానికి కేటాయించిన భూముల్లో జలమండలి నిర్మాణ పనులు చేపట్టవద్దని ఆదేశం

జలమండలి నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి అసహనం కోకాపేటలోని శారదా పీఠానికి కేటాయించిన భూమికి సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. శారదా పీఠానికి కేటాయించిన ఈ భూముల్లో జలమండలి నిర్మాణ పనులు చేపట్టవద్దని ఆదేశించారు. జలమండలికి శారదా పీఠం భూముల కేటాయింపు తక్షణమే రద్దు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించడంతో అక్కడ నిర్మాణ పనులు చేపట్టారు. జలమండలి నిర్మాణ పనులను శారదా పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పీఠం భూములను జలమండలికి కేటాయించిన సమయంలో అక్కడి నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడాన్ని ప్రశ్నించారు. జలమండలికి ఈ భూకేటాయింపులను రద్దు చేసి, శారదా పీఠానికే ఆ భూములు కొనసాగేలా ఆదేశించారు.

# శుభపరిణామం: రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు. అదే సమయంలో, ఎలాంటి స్పష్టమైన ప్రజాప్రయోజన ప్రతిపాదిక లేకుండా పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ నామినేషన్ పద్ధతిలో మీ అల్లుడి అనుయాయులకి హెచ్ఎండీఏ ద్వారా కేటాయించిన 17 ఎకరాల భూమి సంగతి ఏమిటని హరీశ్ రావు ముఖ్యమంత్రిని నిలదీశారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



2లో

# నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు... రాష్ట్ర, దేశ నిర్మాణం

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్న మంత్రి
- రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడి
- విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న మంత్రి



2లో

# పశ్చిమాసియా సంక్షోభం - విమాన సర్వీసులపై కేంద్రం

పశ్చిమాసియాలో ఇరాన్ -ఇజ్రాయెల్, అమెరికా మధ్య ఘర్షణ

- అలర్ట్ అయిన పౌరవిమానయాన శాఖ



# మా దేశంలో పాలనను మార్చడం అసాధ్యం

- ట్రంప్‌పై ఇరాన్ మంత్రి ఆగ్రహం
- మాకు ఎవరి సహాయం అవసరం లేదు.. మమ్మల్ని మేం రక్షించుకోగలమని వ్యాఖ్య
- మా దేశానికి వ్యతిరేకంగా సైనిక చర్యను ప్రారంభించినా పాలనను మార్చలేరన్న మంత్రి
- ఇరుదేశాలు కలిసి తమపై చేస్తున్న యుద్ధం చట్టవిరుద్ధమన్న అబ్బాస్ అరాఘ్చి

తమ దేశంలో పాలనను మార్చడం అసాధ్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అన్నారు. తమకు ఎవరి సాయం అవసరం లేదని, మమ్మల్ని మేం రక్షించుకోగలమని పేర్కొన్నారు. తమ దేశానికి వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలను ప్రారంభించి ఉండవచ్చని, కానీ పాలనను మాత్రం మార్చలేదని అన్నారు. ఉద్రిక్తలను తగ్గించుకోవడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి తమపై చేస్తున్న యుద్ధం

మిగతా 2లో

# బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.

# 21 మంది సజీవదహనం!



పేలుడుతో జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ బిందుమాధవ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు వ్యక్తులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకటలక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె.శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు.మృతులు వీళ్లే : మృతుల్లో ఇప్పటి వరకు 11 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. మృతులు అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నాని ఉన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

గతంలోనూ ఇదే గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. అప్పుడు కూడా కొందరు చనిపోయారు. గతేడాది అక్టోబరు 8న మండపేట మండలం రాయవరంలోనూ పేలుడు సంభవించింది. అక్కడికక్కడే ఆరుగురు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరికొందరు చనిపోయారు. ఎన్ని ఘటనలు జరుగుతున్నా జాగ్రత్తలు పాటించడం లేదు. కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. నిపుణులైన కార్మికులను నియమించుకోవడం లేదు. ఇదే సమయంలో సరైన పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్ల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి : కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి : కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చంద్రబాబు ట్వీట్ చేశారు.తక్షణం సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లాలని హోంమంత్రి అనితకు ఆదేశించారు. సీఎం సూచనలో హుటాహుటిన ఘటనాస్థలానికి హోంమంత్రి వంగలపూడి అనిత బయలుదేరారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంవిచారకరమన్నారు. పేలుడు ఘటనపై ఉన్నతాధికారులతోమాట్లాడినట్లు చంద్రబాబు తెలిపారు. బాధితులకుఅవసరమైన తక్షణ సాయం అందించాలని, ఘటనాస్థలంలో అధికారులు సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.పలువురు దిగ్భ్రాంతి: కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎంతో బాధ కలిగించిందని మంత్రుల అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, ఐవీజు , ఐ.వీ.ఎ.వా.లను మంత్రి సత్య కుమార్ ఆదేశించారు.సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని ఘటనాస్థలికి వెంటనే పంపాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని మంత్రి సుభాష్ సూచించారు. మంటల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పేలుడుకు గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు స్పష్టం చేశారు.

మరో 9 మంది పరిస్థితి విషమం : అయితే పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని స్థానిక ఆర్డీవో తెలిపారు. ప్రస్తుతం బాణసంచా పరిశ్రమ యజమాని పరారీలో ఉన్నారని ఆర్డీవో వెల్లడించారు. అలాగే ఆస్పత్రుల్లో ఉన్న 9 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న మోర్తా శ్రీను, సత్యవేణి పరిస్థితి విషమంగా ఉంది. అలాగే కె.శ్రీను, చిటికెల లక్ష్మి, డి.రాజు, లోవరాజు కాకినాడలో చికిత్స పొందుతున్నారు. అడబాల వీరబాబు పరిశ్రమలో గతంలోనూ పేలుడు జరిగిందని స్థానికులు చెబుతున్నారు.కాకినాడ పేలుడు ఘటన – మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం : సీఎం చంద్రబాబు

కాకినాడ జిల్లాలో భారీ పేలుడు ఘటనలో 21 మంది మృతి – మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన ఏపీ సీఎం చంద్రబాబు సామర్లకోట ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించిన సీఎం : ఏపీలోని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం ఘటనలో 21 మంది మృతి చెందారు. పేలుడు ధాటికి పంటపొలాల్లోకి మృతదేహాలు ఎగిరిపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీస్, ఫైర్, రెవెన్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టారు.తక్షణ సాయం అందించాలి : సమాచారం అందుకున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు విజయనగరం నుంచి హెలికాప్టర్‌లో కాకినాడ బయలుదేరారు. కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. పేలుడు జరిగిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. కలెక్టర్ షణ్మోహన్ ఘటన వివరాలను చంద్రబాబుకు వివరించారు. చంద్రబాబు వెంట బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు ఉన్నారు. మృతుల వివరాలు, క్షతగాత్రుల సమాచారాన్ని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఘటనాస్థలంలో చేపట్టిన సహాయకచర్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఆ ప్రాంతంలో ఎప్పటి నుంచి బాణసంచా తయారుచేస్తున్నరని సీఎం చంద్రబాబు అడగ్గా, చాలా కాలం నుంచి అనుమతులు లేకుండా పరిశ్రమ నడుపుతున్నారని అధికారులు చెప్పారు. మృతుల కుటుంబాలకు అండగా ఉండాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, అధికారులకు సీఎం సూచనలు చేశారు.సామర్లకోట ఆసుపత్రికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను శవపరీక్ష కోసం అధికారులు సామర్లకోట ఆసుపత్రికి తరలించగా మృతుల కుటుంబసభ్యులు ఆసుపత్రి వద్దే ఉన్నారు. వారందరితో మాట్లాడిన సీఎం ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే బాణసంచా పేలుడు ఘటనలో గాయపడి సామర్లకోట ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న ముగ్గురు క్షతగాత్రులను సీఎం చంద్రబాబు పరామర్శించారు. వారితో మాట్లాడి ప్రమాద వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు.నలుగురు అధికారులు సస్పెండ్ : అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేలుడు ఘటన బాధాకరం చాలా దురదృష్టకరమని, క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చంద్రబాబు నాయుడు చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిబంధనల ఉల్లంఘన వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించిన ప్రభుత్వం నలుగురు అధికారులను సస్పెండ్ చేశారు. ఆర్డీవో, డీఎస్పీ, డీఎల్‌వో, ఫైర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.“పేలుడు ఘటన బాధాకరం చాలా దురదృష్టకరం. క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తున్నాం. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చూస్తాం. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తాం.

# పశ్చిమాసియా సంక్షోభం- విమాన సర్వీసులపై కేంద్రం అలర్ట్

: పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై పడే ప్రభావంపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డీజీసీఏ, ఇతర భాగస్వామ్య పక్షాలతో కలిసి ప్రయాణికుల భద్రత, విమాన కార్యకలాపాల కొనసాగింపుపై కీలక ఆదేశాలు జారీ చేశారు.పశ్చిమాసియాలో గగనతల ఆంక్షలు, నోటమ్స్ (చీూూవీం) జారీ అయిన నేపథ్యంలో, ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు, రియల్‌టైమ్ సమన్వయం చేసుకునేందుకు ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఓసీఏ) తెలిపింది. కాగా, అంతర్జాతీయ సర్వీసులు నడుపుతున్న భారతీయ విమానయాన సంస్థలు ఆయా దేశాల గగనతల అడ్వైజరీలను, రూట్ ఆంక్షలను నిరంతరం పర్యవేక్షించాలని రామ్మోహన్ నాయుడు సూచించారు. అంతేకాదు ముందస్తు ప్రణాళికలు, ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ప్రోటోకాల్స్ ప్రకారం విమానాలను దారి మళ్లించడం లేదా రీ-రూటింగ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రస్తుతం దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను అపరేషనల్ అలర్ట్‌లో ఉంచారు. విమానాల మళ్లింపు, అన్‌షెడ్యూల్డ్ ల్యాండింగ్‌లు సహా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ), ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు సూచించారు. గ్రౌండ్ హ్యాండ్లింగ్, పార్కింగ్ బేస్, ఇమ్మిగ్రేషన్ సపోర్ట్, క్రూ లాజిస్టింక్స్ విషయంలో విమానయాన సంస్థలతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.

ఇక విదేశాల్లో ఉన్న భారత పౌరులు, విమానయాన సంస్థల అత్యవసరాల కోసం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పౌర విమానయాన శాఖ నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. మరోవైపు ప్రయాణికులు తగు సమాచారం కోసం నిరంతరం విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. అలాగే విమానాల జాప్యం, రద్దు మొదలైన వాటి గురించి ప్రయాణికులకు ముందుగానే సమాచారం అందించాలని ఆయా విమానయాన సంస్థలకు స్పష్టం చేసింది.పశ్చిమాసియాలో ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికాల మధ్య భీకరంగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, సిబ్బంది భద్రత రీత్యా ఎయిర్ ఇండియా తన విమాన సర్వీసులన్నింటినీ నిలిపివేసింది. మరోవైపు దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్-ఖైమా నగరాలకు విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఇండిగో తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది.వాస్తవానికి భారత్‌తోపాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఖతార్ గగనతలం మూసివేతతో, ఖతార్ ఎయిర్‌వేస్- దోహాకు వెళ్లే సర్వీసులను తాత్కాలికంగా ఆపేసింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. డచ్ విమానయాన సంస్థ కేఎల్ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఒకవేళ ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం మరింత ముదిరితే, రానున్న రోజుల్లో మరిన్ని విమాన సంస్థలు సర్వీసులను నిలిపివేసే అవకాశం ఉంది.

ఇరాన్ సైనిక, అణు స్థావరాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా 'ఆపరేషన్ రోరింగ్ లయన్'ను చేపట్టాయి. దీనితో ఇరాన్ కూడా ప్రతిదాడులకు దిగింది. యుద్ధభయాలతో ఇరాన్, ఇజ్రాయెల్ సహా చాలా పశ్చిమాసియా దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. దీనితో అంతర్జాతీయ విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

# రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం



భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్‌లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. “పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?“ అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు.అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్- అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు.అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం.

రద్దీని తగ్గించేందుకు నిర్మించనున్న నాలుగు లేన్ల ఎలివేటెడ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.వీటితో పాటు 'ప్రతి ఇంటికి నీరు' పథకంలో భాగంగా తాగునీటి ప్రాజెక్టులకు, పునరుత్పాదక ఇంధన రంగంలో భాగంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ, గ్రిడ్ సబ్-స్టేషన్లకు కూడా ఆయన శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలో 'రోజ్‌గార్ ఉత్సవ్' కింద కొత్తగా ఎంపికైన 21,800 మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మహిళల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రధాని రాజస్థాన్ పర్యటన సాగింది. గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారత్ వేగంగా భాగం అవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ కీలక పాత్ర పోషించబోతుందని మోదీ తెలిపారు. గుజరాత్‌లోని సానంద్‌లో ఏర్పాటు చేసిన మైక్రాన్ టెక్నాలజీ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ప్లాంట్‌ను సందర్శించారు. ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల విప్లవంలో భారత్ పాత్ర గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ప్లాంట్‌కు సంబంధించిన ఎంవోయూ మూడేళ్ల కిందటే జరిగింది. ఇందులో అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్‌కు చెందిన పనులు జరుగుతాయని మోదీ తెలిపారు. అమెరికాకు చెందిన మైక్రాన్ టెక్నాలజీ రూ. 22 వేల 516 కోట్ల భారీ పెట్టుబడితో ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు వెల్లడించారు. ఈ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కావడం ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. గత శతాబ్దాన్ని చమురు నియంత్రిస్తే ఈ శతాబ్దాన్ని సెమికండక్టర్లు నియంత్రిస్తాయని అభిప్రాయపడ్డారు.'10, 11 ఏళ్ల క్రితం భారత్‌లో 'డేటా', 'చిప్స్' గురించిన చర్చ కేవలం కొన్ని వర్గాలకే పరిమితమైంది. టెక్నాలజీ గురించి మాట్లాడుకున్నప్పుడు మన చర్చలు ఎక్కువగా ఐటీ సేవల చుట్టూనే తిరిగేవి. కానీ ఈరోజు చూడండి, సాఫ్ట్‌వేర్ రంగానికి పేరుగాంచిన భారత్ ఇప్పుడు 'హార్డ్‌వేర్' రంగంలో కూడా తన ఉనికిని చాటుకుంటూ శక్తిమంతంగా మారుతోంది. ఈరోజు సానంద్‌లో సరికొత్త భవిష్యత్తు ఆవిర్భవించడాన్ని మనం చూస్తున్నాం. మైక్రాన్ సంస్థకు చెందిన ఈ ఏటీఎంపీ ఫెసిలిటీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడం అనేది గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేయనుంది. నేడు భారత్ అత్యంత వేగంగా 'గ్లోబల్ సెమీకండక్టర్ వాల్యూ చైన్'లో అంతర్భాగమవుతోంది' అని మోదీ తెలిపారు.అలాగే ఒకప్పుడు ప్రపంచాన్ని చమురు నియంత్రించేదని, ఇప్పుడు మైక్రోచిప్‌ల కాలం నడుస్తుందని మోదీ అన్నారు. 'ఇది ఏఐ విప్లవ శతాబ్దం. ఈ విప్లవానికి సెమీకండక్టర్ అనేది ఒక వారధిలాగా పని చేస్తుంది. ప్రపంచాన్ని గత శతాబ్దంలో చమురు నియంత్రిస్తే, ఈ శతాబ్దాన్ని సెమీకండక్టర్లు నియంత్రిస్తాయి. ఇది అమెరికా- భారత్ మధ్య బలమైన సహకారం, భాగస్వామ్యాన్ని కూడా సూచిస్తుంది. ఇది అత్యంత కీలకమైంది. ముఖ్యంగా ూ×, చిప్స్ రంగాలలో ఈ రెండు టెక్నాలజీలకు సరఫరా గొలుసులు భద్రపరచడానికి ప్రపంచం మొత్తం కృషి చేస్తోంది. అలాగే ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కూడా ఈ లక్ష్యం కోసం పనిచేస్తున్నాయి. ఏఐ సమ్మిట్ సందర్భంగా అమెరికా- భారత్ మధ్య పాక్స్ సిలికా చొరవ ఈ దిశలో మరొక అడుగు లాంటిదే. మా ఉమ్మడి ప్రయత్నాలు ప్రపంచ ముఖ్యమైన ఖనిజాల సరఫరా గొలుసును మరింత సురక్షితంగా చేస్తాయి. భారతదేశ సెమీకండక్టర్ తయారీ ప్రయాణంలో ఈ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది' అని మోదీ అన్నారు.కాగా, 2023 సెప్టెంబర్‌లో ఈ ప్లాంట్‌నకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో మొదటి ప్రతిపాదనగా ఈ ప్రాజెక్ట్‌ను ఆమోదించారు. రూ. 22,500 కోట్లకు పైగా వ్యయంతో దీని నిర్మాణం జరిగింది. ఇది దేశంలో వ్యూహాత్మక సెమీకండక్టర్ పెట్టుబడులను ట్రాక్ చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత దాదాపు 5 లక్షల చదరపు అడుగుల క్లీన్‌రూమ్ స్పేస్ కలిగి ఉంటుంది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్లీన్‌రూమ్‌లలో ఒకటిగా ఇది మారనుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెమరీ స్టోరేజ్, హై స్పీడ్ పెర్ఫార్మెన్స్ లాంటి సేవలు అందించేందుకు అందుబాటులోకి రానుంది.

## మా దేశంలో పాలనను మార్చడం అసాధ్యం:

## ట్రంప్‌పై ఇరాన్ మంత్రి ఆగ్రహం

చట్టవిరుద్ధమని విదేశాంగ మంత్రి మండిపడ్డారు. అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ ఫస్ట్‌గా మార్చారని విమర్శించారు. దురాక్రమణదారులకు తమ సాయుధ బలగాలు సరైన గుణపాఠం చెబుతాయని అన్నారు.ఇదిలా ఉండగా, అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడి నేపథ్యంలో టెహ్రాన్‌ను ఖాళీ చేయాలని ఇరాన్ తమ ప్రజలకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, అమెరికా దాడి నేపథ్యంలో దుబాయ్, అబుదాబీ సహా వివిధ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. 14 అమెరికా స్థావరాలపై చేసిన దాడిలో వందలాది మంది అమెరికా సైనికులు హతమైనట్లు ఇరాన్ ప్రకటించింది.కాగా, ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో హార్మోజ్‌గాన్ ప్రావిన్సు మినాబ్ నగరంలో ఒక బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మందికి పైగా మృతి చెందినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ దాడిలో మరో 45 మంది గాయపడ్డారు. దాడి సమయంలో పాఠశాలలో 170 మంది విద్యార్థులు ఉండగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇరాన్ పారామిలిటరీ ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్‌కు ఇక్కడ స్థావరం ఉంది.

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు... రాష్ట్ర,

## దేశ నిర్మాణం: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదని, అది రాష్ట్ర, దేశ నిర్మాణమని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ అండ్ జనరల్ కౌన్సిల్ మీటింగ్-2025-26 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అభివృద్ధికి నిర్మాణ రంగం కీలకమని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు మంత్రి సూచించారు.ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి, బడ్జెట్ కేటాయిస్తాయి, ప్రాజెక్టులను ప్రకటిస్తాయని కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మాత్రం బిల్డర్లేనని అన్నారు. బిల్డర్లు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయని, వంతెనలు దూరాన్ని తగ్గిస్తాయని అన్నారు. బిల్డర్లు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయని అన్నారు. అందుకే నిర్మాణ రంగం అంటే తన వరకు కేవలం కాంట్రాక్టు కాదని, దేశ, రాష్ట్ర నిర్మాణమని వ్యాఖ్యానించారు.అభివృద్ధికి పునాది మౌలిక వసతులేనని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రోడ్లు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదని, చుట్టుపక్కల జిల్లాల్లో అభివృద్ధికి మార్గాలు వేస్తుందని అన్నారు. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## బంగాల్‌లో ముగిసిన ఎస్ఐఆర్- జాబితా నుంచి

## 58లక్షలకు పైగా ఓటర్ల తొలగింపు

బంగాల్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ ముగిసింది. దీంతో ఈసీ శనివారం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 58,20,899 మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించింది. ఎస్ ఐఆర్ ప్రక్రియకు ముందు బంగాల్‌లో మొత్తం 7.66 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం 7.04 కోట్ల ఓటర్లు ఉన్నట్లు ఈసీ పేర్కొంది. మొత్తం 58 లక్షలకుపైగా ఫారాలు అందలేదని ఈసీ తెలిపింది. 24 లక్షలకు పైగా ఓటర్లు చనిపోయారని వెల్లడించింది. ఇతర కారణాల వల్ల మరికొంత మందిని జాబితా నుంచి తొలగించామని తెలిపింది.“మొత్తం 58,20,899 ఎన్యూమరేషన్ ఫారమ్‌లు అందలేదు. దాదాపు 24,16,852 మంది మరణించినవారిగా గుర్తించాం. 12,20,039 మంది గైర్హాజరు అయ్యారు. 19,88,076 మంది ఇతర ప్రాంతాలకు మారినట్లు నమోదు అయింది. 1,38,328 మంది ఇప్పటికే ఇతర చోట్ల ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు గుర్తించాం. అదనంగా 57,604 పేర్లు ఇతర కారణాలతో తొలగించాం“ అని ఈసీ అధికారులు పేర్కొన్నారు.2025 డిసెంబర్ 16న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత, ఫారం-6, 6ూ ద్వారా 1,82,036 మంది కొత్త ఓటర్లను చేర్చారు. ఫారం-8 ద్వారా 6,671 సవరణలు, చేర్పులు చేశారు. విచారణలో ఉన్న 60,06,675 మంది ఓటర్లను తుది జాబితాలో చేర్చినట్లు ఈసీ వెల్లడించింది. ముసాయిదా జాబితా సమయంలో ఉన్నట్లుగానే లింగ నిష్పత్తి 956 వద్ద కొనసాగుతోందని తెలిపింది.మరోవైపు, ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఓటరును చేర్చడం, అనర్హులను పారదర్శకంగా తొలగించడమేనని ఎన్నికల సంఘం పేర్కొంది. 100 శాతం భౌతిక ధృవీకరణ విధానాన్ని అనుసరించినట్లు వెల్లడించింది. బూత్ స్థాయి అధికారులు వ్యక్తిగతంగా ఫారమ్‌ల పంపిణీ, సేకరణ బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపింది. ఈ సమగ్ర ప్రక్రియ ద్వారా మరణించిన వారు, శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు, డూప్లికేట్ నమోదులు వంటి అనర్హ పేర్లను గుర్తించి తొలగించామని అధికారులు పేర్కొన్నారు.ఓటర్లు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని, అవసరమైతే చేర్పు (ఫారం-6/6ూ), సవరణ (ఫారం-8), తొలగింపు (ఫారం-7) కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు. హాజరైన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య.








**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 28/** వికారాబాద్.లయన్స్ క్లబ్ ఆఫ్ వికారాబాద్ ఆద్వర్యంలో 16వ వార్డు లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగామెడికల్ క్యాంపును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ ఏం ఈ ఓ వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్, లయన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ సుందర్ రావు, డిస్టిక్ చైర్మన్ లవకుమార్, వికారాబాద్ ప్రెసిడెంట్ సాధు సత్య నంద్ మరియు క్లబ్ సభ్యులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, విద్యార్థినులు, నాయకులు, తదితరులు.పాల్గొన్నారు.

ఈసందర్భంగా గడ్డం అనన్య మాట్లాడుతూ. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వికారాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులకు నా అభినందనలు.తెలిపారు అవసరమైన వారందరూ ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని నా విజ్ఞప్తి. చేశారు. పేదలకు సేవ చేయాలంటే డబ్బులు కాదు ముందుగా మంచి మనసు ఉండాలి. పేదలకు సేవ చేయాలనే తపన ఉన్న మా నాన్న గారు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చూసే నేను కూడా చిన్న వయసులోనే రాజకీయాల లోకి రావడం జరిగింది. మీ ఆశీర్వాదంతో 24 సంవత్సరాలకే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యాను. నాన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదర్శంగా తీసుకుని నా శక్తి మేరకు నేను కూడా పేదలకు సేవ చేస్తాను. అన్ని తెలిపారు.ముఖ్యంగా బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలకు ప్రాముఖ్యత ఇస్తాను.అన్ని పేర్కొన్నారు.సామాజిక సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి,, నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను, నా సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను.ఈసందర్భంగా పదవ తరగతి బాలికలకు ఎగ్జామ్ ప్యాడ్లు, జామెట్రీ బాక్స్, పెన్నులతో పాటుగా పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ ను అందజేసిన లయన్స్ క్లబ్ మెంబెరలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న రాహుల్ గాంధీ వికారాబాద్ రాక.వికారాబాద్ బందోబస్త్ పై సమీక్షా. చేసిన వికారాబాద్ జిల్లా. ఎస్ పి స్నేహ మెహ్రా.







**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 28/.** వచ్చే నెల మార్చి 2వ తేదీన వికారాబాద్ జిల్లా అనంతగిరి లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ మరియు ఇతరులు పర్యటించనున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐ.పి.ఎస్. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఎస్పీ గారు సుదీర్ఘంగా చర్చించారు. వివిఐపిల పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యున్నత స్థాయి భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపి టీ ) ద్వారా బందోబస్తుకు సంబంధించిన పూర్తి ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా హెలిప్యాడ్ వద్ద భద్రత, కాన్వాయ్ ప్రయాణించే రూట్ మ్యాప్, సభా ప్రాంగణం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పర్యటన సాగే మార్గాల్లో ముందస్తుగా తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పర్యటన ప్రశాంతంగా ముగిసేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఇట్టి సంధార్భంగా పోలీస్ అధికారులకు తెలియజేయడం జరిగింది.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, పరిగి డిఎస్పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఇంచార్జ్ డీఎస్పీ శ్రీనివాసులు,డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య, ఏఆర్ డిఎస్పి వీరేష్, సీఐలు,ఆర్ఐ లు,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి.



**జిల్లా ఇంచార్జి ,కార్మిక,గనుల శాఖ**

**మంత్రి వివేక్ వెంకటస్వామి.**

**సమస్త పక్షాళనం మెదక్ ఫిబ్రవరి 28:** మెదక్ జిల్లాను రాష్ట్రశీలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంత్రి వివేక్ వెంకటస్వామి నీ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను రాష్ట్రశీలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ, ప్రజాప్రభుత్వానికి మరింత మంచి పేరు తేవాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తన శక్తి వంచనతో అహర్నిశలు పనిచేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు.

## విజన్ వృద్ధాప్య ఆశ్రమాన్ని పర్వేక్షించిన న్యాయమూర్తి

**వృద్ధులు ఎదుర్కొంటున్న పెన్షన్స్ వైద్య సమస్యల**

**పరిష్కారానికి అధికారులతో సమీక్ష ఎం.హేమలత**

**జూనియర్ సివిల్ జడ్జ్- కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**








**సమస్త పక్షాళనం: మెదక్ జిల్లా నర్సాపూర్ ఫిబ్రవరి 28**జాతీయ, తెలంగాణ రాష్ట్ర , మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో విజన్ వృద్ధాప్య ఆశ్రమాన్ని సందర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ప్రత్యక్షంగా విజన్ వృద్ధాప్య ఆశ్రమాన్ని పరిశీలించి వృద్ధులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడగడంతో వృద్ధులు బదిలీస్తూ అమ్మ మాకు నిత్యవసర మందులు లేక ఇబ్బందులు పడుతున్నామని చేతిలో డబ్బులు లేవని,పెన్షన్స్ ఆధార్ కార్డు, కూడా మాకు లేవని ప్రభుత్వ పథకాలు మాకు అందట్లేదని లీగల్ సర్వీస్ ద్వారా న్యాయం చేయమని కోరడంతో, విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు కూడా ఆరు నెలలుగా వైద్యపరమైనటువంటి మందులు వృద్ధులకు రోజువారీగా వాడుకొనుటకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం ఆసుపత్రి ద్వారా సంబంధిత వైద్య పరీక్షలు మాత్రలు ఇప్పించమని న్యాయమూర్తి నీ కోరడంతో తక్షణమే న్యాయమూర్తి ఎం.హేమలత స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ శాఖల ఆర్ డి మెడికల్ ఆఫీసర్ ఆధార్ నిర్వాహకులతో సమీక్ష జరిపి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది,అనంతరం వృద్ధుల పట్ల అందరూ ప్రేమభావంతో చూడాలి అన్నారు,

ఈ కార్యక్రమంలో విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు పట్లోళ్ల అబర్ణ, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, కౌన్సిలింగ్ సూపర్వైజర్ ఎన్.జి.సుజాత రెడ్డి, లీగల్ సర్వీస్ సిబ్బంది తలారి అరుణ, వై. శ్రీనివాస్, వృద్ధులు పాల్గొనడం జరిగిందోయమని కోరడంతో, విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు కూడా ఆరు నెలలుగా వైద్యపరమైనటువంటి మందులు వృద్ధులకు రోజువారీగా వాడుకొనుటకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం ఆసుపత్రి ద్వారా సంబంధిత వైద్య పరీక్షలు మాత్రలు ఇప్పించమని న్యాయమూర్తి నీ కోరడంతో తక్షణమే న్యాయమూర్తి ఎం.హేమలత స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ శాఖల ఆర్ డి మెడికల్ ఆఫీసర్ ఆధార్ నిర్వాహకులతో సమీక్ష జరిపి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది,అనంతరం వృద్ధుల పట్ల అందరూ ప్రేమభావంతో చూడాలి అన్నారు, ఈ కార్యక్రమంలో విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు పట్లోళ్ల అబర్ణ, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, కౌన్సిలింగ్ సూపర్వైజర్ ఎన్.జి.సుజాత రెడ్డి, లీగల్ సర్వీస్ సిబ్బంది తలారి అరుణ, వై. శ్రీనివాస్, వృద్ధులు పాల్గొనడం జరిగింది.

## 10వార్డు గిరిగేట్ పల్లి లో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన వికారాబాద్ టౌన్ వైస్ చైర్మన్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి.







**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ టౌన్ ఫిబ్రవరి 28**వికారాబాద్ మున్సిపల్ లోని పదో వార్డులో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేశారు.10వార్డు కౌన్సిలర్ వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ టౌన్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రెడ్యానాయక్ దండు బుచ్చయ్య మాజీ సర్పంచ్ కొత్తగాడి నర్సింలు రాము చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయేషా మీరా సంఘటన పట్ల చట్టం, న్యాయం, ధర్మం.కండ్లు మూసుకున్నాయా?

**లేక అమ్ముడు పోయినయా?**

**చట్టాలు ఉన్నోళ్లకు చుట్టాలుగా అమ్ముడుపోతున్నాయా.**

**ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత.**



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 28/** వికారాబాద్ : ఆయేషా మీరా సంఘటన 2007 డిసెంబర్ 27న విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నం శ్రీదుర్గా లేడీస్ హాస్టల్‌లో జరిగిన బలాత్కారం, దారుణ హత్య ఘటన అపుడు 17 సంవత్సరాల ఫార్మసీ విద్యార్థి అయేషా మీరా ను హాస్టల్ లోపలి స్నానపు గదిలో కత్తిపోట్లతో దారుణంగా నరికివేసి, బలాత్కారానికి గురిచేసిన ఆమె హత్య కు కారనమైనటువంటి నిందితులను శిక్షించాలని న్యాయం కోసం 18 సంవత్సరాలుగా నిరీక్షించిన ఆమె తల్లిదండ్రులకు నేడు ఈ వ్యవస్థలు ఏం సమాధానం చెప్తున్నాయి.

ఆయేషా మీరు తల్లిదండ్రులు ఆమెను చదువు కోసమని హాస్టల్లో చేర్పించి హాస్టల్ గది లోపల వాష్ రూమ్ రక్తపు మడుగులో తన కూతురు విగత జీవిగా ఉండడానికి చూసి తట్టుకోలేకపోయారు తమ కూతురు కు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదు అని తన కూతురు చావుకు కారణం అయినటువంటి వారిని శిక్షించాలని ఆమె పుట్టినప్పటి నుండి 17 సంవత్సరాలు ఆమెతో గడిపారు ఆమెకు న్యాయం చేయాలని చనిపోయిన తర్వత ఆమె వయసు కటే ఎక్కువే 18 సంవత్సరాలు న్యాయపోరాటం చేయడం జరిగింది. ఎంతో ఓర్పుతో న్యాయం కోసం ఎదురు చూస్తూ న్యాయపోరాటం చేసిన తల్లిదండ్రులకు నేడు అన్యాయం జరిగింది.

ఈ కేసులో నేరం ఎవరిది క్లియర్‌గా నిర్ధారణ కాకపోవడంతో, సీబీఐ కేసు మూసేసినట్లుగా అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికి చాలా సంవత్సరాల తర్వాత కూడా ఆయేషా మీరా అవశేషాల్ని నేడు ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు వారు ఇంకా న్యాయం దొరకలేదని, మైనార్టీ ప్రజలకు సరైన న్యాయం లేదు అని బాధతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో మొదటిసారి ఆమెకు ఫోరెన్సిక్ పోస్టుమార్టం జరిగింది ప్రధాన అనుమానితుడు సత్యంబాబు కొంతకాలం పోలీసుల ముందు నేరం ఒప్పుకున్నాడు, కానీ తర్వాత ఆధారాలు, ఫోరెన్సిక్ రిపోర్ట్ల కరెక్ట్ గా లేనందున అతను నిర్దోషిగా బయటపడ్డాడు.

ఆయేషా మీరా హత్య కేసు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. హత్య జరిగిన రోజు నుంచి నేటి వరకు ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న ఈ కేసులో దోషి ఎవరనేది ఇప్పటికీ తేలలేదు. ఈ కేసులో అరెస్టయిన ప్రధాన అనుమానితుడు సత్యం బాబు సైతం నిర్దోషిగా బయటపడ్డాడు. దీంతో ఈ కేసు సీబీఐకి అప్పగించారు. అయితే, ఈ కేసుకు సంబంధించిన ఆధారాల రికార్డులు విజయవాడ కోర్టులో ధ్వంసం కావడంతో. తిరిగి వాటిని సేకరించడం సీబీఐకి సవాల్‌గా మారింది. దీంతో రీ–పోస్ట్‌మార్టం నిర్వహించాలని సీబీఐ నిర్ణయించింది. దీనికి కోర్టు కూడా అనుమతి ఇచ్చింది. సి బి ఐ విచారణ అనంతరం సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన ఈ కేసు సరైన సాక్షాదారాలు లేవన్న కారణంతో క్లోజ్ చేయడం జరిగింది. రాజకీయ పలుకుబడితో మాజీ మంత్రి కోనేరు రంగారావు మనుమడు సతీష్ అతని స్నేహితులను ఈ కేసును నుండి తప్పించడానికి సాక్షాధారాలను సక్రమంగా సేకరించకుండా రాజకీయ అండదండలకు తల్లిగా వ్యవస్థలు అన్యయమైన తీర్పును చూసి ఆనంద పడుతున్నటువంటి పరిస్థితుల్లో ఆడపిల్లలకు రక్షణ ఇంకెక్కడున్నది అని అన్నారు.

# కుంట కబ్జాను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు.





**పైపులుతొలగించిన రెవెన్యూ అధికారులు.**



**సమస్త ప్రక్షాళనం/హత్నూర:** కొందరు వ్యక్తులు పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రభుత్వ కుంట కట్టను ఏకంగా ధ్వంసం చేసి కుంట లో పైప్లైన్ వేసి రోడ్డు వేసేందుకు ప్రయత్నిస్తుండగా రెవెన్యూ అధికారులు వెంటనే అడ్డుకొని పైపులు తొలగించారు. ఈ సంఘటన శనివారం హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులోని నల్లకుంట కుంటకట్టను ధ్వంసం చేసి కుంటలో నుంచే పైప్లైన్ వేసి రోడ్డు చేస్తున్న క్రమంలో సమాచారం అందుకున్న తాసిల్దార్ పర్వీన్ షేక్ వెంటనే రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిబాబు తో పాటు జిపి ఓ లను సంఘటన స్థలానికి పంపించి కబ్జా గురైన కుంటకట్ట పైప్ లైన్ ను తొలగించారు. కట్ట తువకంతో పాటు రోడ్డు వేసేందుకు ఏకంగా కుంటలో పైప్ లైన్ ఏర్పాటు చేసి ఇతర ప్రాంతం నుంచి అక్రమంగా మొరం తీసుకొచ్చి వేస్తున్నారు. ప్రభుత్వ నల్లకుంటను కబ్జా చేసిన కట్ట ధ్వంసం చేసిన కేసు నమోదు తో పాటు చర్యలు తీసుకుంటామని ఆర్ ఐ హరిబాబు కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ పండరీనాథ్, సాయి కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా వెల్చాల్ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం.












**భారీగా తరలివచ్చిన వివిధ గ్రామాల భక్తులు.**

**సమస్తప్రక్షాళనం మోమిన్ పేట ఫిబ్రవరి 28:** అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో వెల్చాల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్ద ల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల తో నిర్వహించారు. శనివారం మోమిన్ పెట్ మండలంలోని వేల్చాల్ గ్రామ శివారులోని పులిలంక అడవి ప్రాంతంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర మహోత్సవం నిర్వహించారు. పులిలంక గుట్టపైన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం తరువాత వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ దామోదర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మున్నూరి కిరణ్ కుమార్, రఘువీరారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంజీవరెడ్డి, సమ్మయ్య, మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో మెరిసిన గొల్ల హృశికేష్..



సమస్త పక్షాళనం జహీరాబాద్ ఫిబ్రవరి28:అల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలో మెరిసిన హృశికేష్. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పాస్తపూర్ గ్రామానికి చెందిన గొల్ల నర్సింహులు కుమారుడు హృశికేష్ అల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో 1406వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా హృశికేష్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## వికారాబాద్ లో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య.



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ టౌన్ . ఫిబ్రవరి 28/** వికారాబాద్ : వికారాబాద్ పోలీస్ శాఖలో విషాదం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో అందరితో కలివిడిగా ఉండే ఓ మహిళా కానిస్టేబుల్ మనస్తాపంతో తనువు చాలించారు. వికారాబాద్ పట్టణంలోని టౌన్ గంగారం సాయిబాబా కాలనీలో నివాసం ఉంటున్న దివ్య అనే కానిస్టేబుల్ శనివారం తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె రాసిన సూసైడ్ నోట్ ఇప్పుడు ప్రతి ఒక్కరినీ కన్నీటిపర్యంతం చేస్తోంది. మృతురాలు దివ్య ప్రస్తుతం ధరూర్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఆమె ఇంట్లో విగతజీవిగా పడి ఉండటం చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రఘుకుమార్ ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు దివ్య రాసిన ఆఖరి లేఖ (సూసైడ్ నోట్) లభ్యమైంది. తండ్రి మరణం తర్వాత కుటుంబంలో ఎదురవుతున్న పరిస్థితులే ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురిచేసినట్లు లేఖ ద్వారా తెలుస్తోందొూనా చావుకు ఎవరూ కారణం కాదు. నాన్న మన మధ్య లేకపోవడం వల్లే మనకు ఇన్ని బాధలు వస్తున్నాయి" అని దివ్య ఆ లేఖలో పేర్కొన్నట్లు సీఐ వెల్లడించారు. తండ్రిని కోల్పోయిన వెలితిని భరించలేక, ఆ జ్ఞాపకాలతో ఏర్పడిన మానసిక సంఘర్షణ వల్లే ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న దివ్య కుటుంబ సభ్యులు, సహచర పోలీసులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. బాధ్యతాయుతమైన పోలీస్ వృత్తిలో ఉండి అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన దివ్య ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం తోటి ఉద్యోగులను కలిచివేస్తోంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపడుతున్నారు.

## పౌరహక్కుల దినోత్సవ సందర్భంగా దళితులకు ఆలయ ప్రవేశం



**సమస్త ప్రక్షాళనం/హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో సర్పంచ్ ప్రమీల సాయిలు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ పర్వీన్ షేక్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్ష లేకుండా అందరూ సోదర భావంతో సమానంగా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. గ్రామంలో ఉన్నటువంటి ఆలయాల్లోకి దళితులను రానివ్వడం లేదని అక్కడున్నటువంటి యువకులు అనడంతో తాసిల్దార్ ఫర్విన్ షేక్ ఆలయాల్లోకి  దళితులను రానివ్వకుంటే చట్టరీత్య చర్యలు ఉంటాయని వెంటనే దళితులను ఆలయ ప్రవేశం చేయించి పూజారి మాణిక్ శర్మ చేత ప్రత్యేక పూజలు చేయించారు. గ్రామంలో బాల్యవివాహాలు చేయకూడదని బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే కల్యాణ లక్ష్మి రాకపోగా జైలు శిక్ష తప్పదని ఆమెచ్చరించారు. గ్రామంలో ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ మద్యపానాన్ని నిషేధించడం వయోజన విద్య వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మహిళలు పురుషులు అనే బేద అభిప్రాయం లేకుండా సమానంగా కూలి ఇవ్వాలని సూచించారు. ఇలాంటి మూఢనమ్మకాల మీద జనాభిజ్ఞాన వేదిక ద్వారా ప్రోగ్రాం చేసి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు శంకర్, ఎల్లమ్మ, దశరథ, మౌనిక, మమత, కళ్యాణ్ రాజ్, రేనా ఆర్ ఐ జి పి ఓ లు ప్రవీణ్, రమేష్, మైపాల్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, ప్రవీణ్, అంగన్వాడి టీచర్ విజయ, ఆశ నాగమణి, మాణిక్య రెడ్డి,మధుసూదన్, శంకర్, గ్రామంలోని యువతీ యువకులు పాల్గొన్నారు.

# మెకానికల్ బాజా సే ఇండియా 2026 3వ రోజు స్టాటిక్, డైనమిక్ ఈవెంట్స్ మరియు సబ్జెక్టు ప్యానల్ డిస్కషన్స్" నిర్వహణ














**సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్:** బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్‌లో మెకానికల్ బాజా సే ఇండియా 2026 మూడోవ రోజు వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు ఉత్కంఠభరితంగా కొనసాగాయని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ తెలియపరిచారు. మూడోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను టెక్నికల్ ఇన్స్పెక్షన్ మరియు బ్రేక్ టెస్ట్ ప్రక్రియలతో సాగింది. వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నదాన్ని కఠినంగా పరిశీలించారు. డైనమిక్ ఈవెంట్స్లో యాక్సిలరేషన్, స్లెడ్ పుల్, మాన్యువరబిలిటీ మరియు స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధానంగా సాగాయి.. సాయంత్రం సమయానికి 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ను విజయవంతంగా పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్ట్లో ఉత్తీర్ణులై డైనమిక్ రౌండ్స్కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో భద్రతా పరీక్షలు పోటీ నాణ్యతను మరియు విశ్వసనీయతను నిర్ధారించే కీలక పరీక్షలన్నీ నిర్వహించటం జరిగింది. రేపటి ఫైనల్ రేసింగ్ కోసం బగ్గీలు అన్ని సిద్ధమైనాయి.బాజా సే ఇండియా 2026 సహ-కన్వీనర్ శ్రీమతి లలితా పాత్ర వారు మాట్లాడుతూ, ఈ టెక్నికల్ డైనమిక్ ఈవెంట్స్ ద్వారా బగ్గీల ఫిట్నెస్ సమర్థం విద్యార్థుల సాంకేతియా నూతన ఆవిష్కణలకు ఆలోచనలకు ప్రతిభకు నిదర్శనంగా ఈ పోటీలు నిర్వహించాబడుతున్నాయని చెప్పారు. రేపు ఆదివారం చివరి ఎండ్యూరెన్స్ రేస్ ఎ జ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతుంది . తదనంతరం విజేతలు బహుమతి ప్రదానం జరుగుతుంది.క్లా"స్రూమ్ వెలుపల విద్య అనుభవాధారిత అభ్యాస విధానం" అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో నామ్టెక్ డైరెక్టర్ డా. కె. సి. వోరా మోడరేటర్గా వ్యవహరించారు. ఈ చర్చలో ఐఐటీ హైదరాబాద్ అకాడెమిక్ డీన్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ పాండే, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ వి. ఆర్. గణేశన్, ఖాట్మండు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గోకర్ణ పౌడెల్, ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రతినిధి గరిమా ఝూంబ్, మ్యాథ్వర్క్స్ మేనేజర్ డా. వీర్ అలక్షేంద్ర, గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పర్శురామ్ పాక, సే ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ నాయర్ మరియు టీ వి ఎస్ మోటార్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్ పద్మేష్ సేవ్డా పాల్గొన్నారు. అకాడమియా మరియు పరిశ్రమ మధ్య గ్యాప్ను తగ్గిస్తూ, విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించే అనుభవాధారిత వేదికల ప్రాముఖ్యతపై చర్చించారు.ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యంబాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు మేనేజర్, శ్రీ బి బాపిరాజు గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ టిఎల్ఎన్ సురేష్ గారు వారు నిరంతరం కృషి చేస్తున్నారు.

# వికారాబాద్ లో ఇఫ్తార్ విందు లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.




సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా.ఫిబ్రవరి 28/ వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్

రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మహబూబ్ ఆలంఖాన్ నవాబ్ గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ కర్ణాటక అసెంబ్లీ చీఫ్ విప్ సలీం, పరిగి శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు.పాల్గొన్నారు ముందుగా ప్రార్థనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఈరోజు ఉపవాస దీక్షను విరమింపచేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రముఖులు.పాల్గొన్నారు

ఈసందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ, ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా దీపక్ తివారి, పదవీ బాధ్యతలు స్వీకరణ.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 28/**వికారాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా దీపక్ తివారి,ఐఏఎస్ శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, ఎసి ఎల్ బి సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛా లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , ఐఏఎస్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, విద్యా, వైద్యం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు .జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.శాఖ ల వారీగా, మండలం వారీగా రివ్యూ చేస్తానని, మీరు చేపట్టే పనులు అభివృద్ధి ఫోటోలు మరియు పూర్తి వివరాల తో నోట్ సమర్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాడల్ ఐక్యరాజ్యసమితి.





సమస్త ప్రక్షాళనం మెదక్ ఫిబ్రవరి 28: మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మాడల్ ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాధికారి విజయ, జెడ్పి సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవెలి ఘనపూర్ ఎంఈఓ మధుమోహన్, సీఎమ్ఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్ హాజరయ్యారు. న్యాయ నిర్ణయతలుగా మెదక్ ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు, చైర్మన్ రవిబాబు, వైస్ చైర్మన్ నర్సింలు, అనుసంధాన కర్తగా ప్రభాకర్, సూపర్వైజర్లు గా దేవి సింగ్,సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రశాంత,భూలి బాయి,సంగీత, సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాల నుండి ఇద్దరు ఇద్దరు విద్యార్థుల చొప్పున 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని, ఆ దేశాల తరఫున చర్చలో పాల్గొనడం జరిగింది. 10 పాఠశాలల నుండి జర్నలిస్టుగా పదిమంది విద్యార్థులు వ్యవహరించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి విద్యార్థులను 11 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది ఏ ఎం ఓ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, స్వరూప రాణి,కిషన్ ప్రసాద్, లింగం తదితరులు పాల్గొన్నారు

# ఉగాది ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

**భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**






శ్రీశైలంలో మార్చి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారని తెలిపారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో రద్దీ ఉండే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ నుంచి పాదయాత్ర భక్తులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు.

**త్రాగునీరు – వైద్య సదుపాయాలు**

భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు రోజుకు 4 నుంచి 5 లక్షల నీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. మార్చి 8వ తేదీ నుంచి ప్రధాన ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, పాదయాత్ర మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రొటేషన్ పద్ధతిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్ కలర్ డస్ట్‌బిన్లలో సేకరించి తక్షణం నిర్వహించాలని సూచించారు.

**పారిశుద్ధ్యం –మౌలిక వసతులు**

ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్దిష్ట ప్రదేశాల్లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓను ఆదేశించారు. గాలివానలు వచ్చినా షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు దృఢంగా ఉండేలా ఆర్ అండ్ బి శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**పార్కింగ్ – ట్రాఫిక్ నిర్వహణ**

పార్కింగ్ ప్రదేశాల్లో తగినంత వెలుతురు, త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు వాహనాలు మొరాయించినపుడు తరలించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు మెకానిక్స్‌తో సహా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లింగాలగట్టు, పాతాళగంగా ప్రాంతాల్లో ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖకు సూచించారు.

**భక్తుల సౌకర్యం – భాషా సేవలు**

తెలుగు, కన్నడ భక్తుల కోసం 'మే ఐ హెల్ప్ యూ' డెస్క్‌లను పెంచాలని, ముఖ్యంగా కన్నడ భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా కన్నడలోనూ ప్రకటనలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**దర్శన ఏర్పాట్లు**

రోజుకు 8,000 నుంచి 10,000 మందికి స్లాట్ విధానంలో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో స్లాట్ రెండు గంటల పాటు ఉండగా, మొత్తం ఎనిమిది గంటలు స్లాట్ దర్శనం నిర్వహిస్తారు. మిగిలిన సమయంలో ఉచిత దర్శనం కొనసాగుతుంది. స్పర్శ దర్శనం ప్రారంభానికి గంటన్నర ముందే ఉచిత దర్శనం క్యూ లైన్లను ఖాళీ చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన సమయాల వివరాలు డిస్ప్లే బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ, విద్యుత్ భద్రత, టోల్ మినహాయింపు (మార్చి 16ఉ19 వరకు), పాతాళగంగా బోటు సేవలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల రద్దీని బట్టి 6వ తేదీ నుంచి వాలంటీర్లను నియమించే అంశంపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్ణాటక, అనంతపురం ప్రాంతాల నుంచి వాలంటీర్లను సమీకరించనున్నట్లు చెప్పారు. కన్నడ భాష తెలిసిన పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా నుంచి రప్పించేందుకు ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు.

ఆత్మకూరు అటవీ శాఖ డిడి విఘ్నేష్ అపూర్వ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వచ్చే పాదయాత్ర మార్గాల్లో ఫైర్ వాచర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు దేవస్థాన ఈఓ శ్రీనివాసులు ఉగాది ఉత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, డిఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దుబాయ్, రియాద్, దోహాపై ఇరాన్ క్షిపణి దాడులు- అమెరికా సైనిక స్థావరాలే టార్గెట్!



పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-ఇరాన్‌ల యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఇజ్రాయెల్-అమెరికా చేస్తున్నదాడులకు ప్రతీకారంగా ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా యూఏఈలోని అబుదాబి, దుబాయ్, ఖతార్‌లోని దోహా, సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లపై క్షిపణలతో దాడి చేసింది.

యూఏఈపై దాడి

అబుదాడిలోని ఒక నివాస ప్రాంతంలో క్షిపణి శకలాలు పడడంతో అక్కడ ఒక ఆసియాకు చెందిన ఒక పౌరుడు మరణించినట్లు యూఏఈ రక్షణమంత్రిత్వశాఖ ధ్రువీకరించింది. 'ఇలాంటి చర్యలు ప్రమాదకరమైన ఉద్రిక్తతలు దారితీస్తాయి. పౌరుల భద్రతను భంగపరిచే ఇలాంటి పిరికిపంద చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం' అని ప్రకటించింది. భారీ పేలుడు ధాటికి కిటికీలు పగిలిపోయాయని, ఆకాశంలో అగ్నిగోళాల్లాంటి క్షిపణులు దూసుకుపోవడం చూశామని పలువురు దుయాబ్ నివాసితులు చెప్పారని మీడియాలో వార్తలు వస్తున్నాయి.

అమెరికా సైనిక స్థావరాలే టార్గెట్

అయితే ఇరాన్ దాడులు చేసిన ఈ నగరాలు అన్నీ, అమెరికా దళాలకు ఆశ్రయం కల్పిస్తున్నవే కావడం గమనార్హం. అబుదాబిలోని 'అల్ దఫ్రా' ఎయిర్‌బేస్, దుబాయ్‌లోని 'జెబెల్ అలీ' పోర్ట్ (అమెరికా నౌకాదళానికి చెందిన అతిపెద్ద కేంద్రం), దోహాలోని 'అల్ ఉదైద్' ఎయిర్ బేస్ (యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయం), సౌదీలోని 'ప్రిన్స్ సుల్తాన్' ఎయిర్ బేస్- ఇలా అమెరికాకు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేసింది.

బహ్రెయిన్‌లోని 5వ ఫ్లీట్‌పై దాడి

బహ్రెయిన్ రాజధాని మనామాలో అమెరికా నౌకాదళానికి చెందిన 5వ ఫ్లీట్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడులు చేసింది. "సర్వీస్ సెంటర్‌పై క్షిపణిదాడి జరిగింది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అని బహ్రెయిన్ నేషనల్ కమ్యునికేషన్ సెంటర్ తెలిపింది. అటు జోర్డాన్‌లోనూ వార్ సైరన్లు మెగగా, కువైట్ తన గగనతలంలోకి వచ్చిన క్షిపణులను అడ్డుకున్నట్లు తెలిపింది.

సౌదీ, ఖతార్‌లపై ఎటాక్

ఖతార్ తమపై ఇరాన్ జరిపిన దాడులను విజయవంతంగా తిప్పికొట్టినట్లు పేర్కొంది. ఇరాన్ దాడుల వల్ల తమకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడించింది. మరోవైపు సౌదీ అరేబియా ఈ "ఇరాన్ దురాక్రమణ"ను ఖండిస్తున్నట్లు పేర్కొంది. ఇది యూఏఈ, బహ్రెయిన్, ఖతార్, కువైట్, జోర్డాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. టెహ్రాన్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

ఇరాన్‌పై 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'

శనివారం ఇజ్రాయెల్, అమెరికాలు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయమే లక్ష్యంగా దాడులు చేశాయి. అయితే ఆ సమయంలో ఖమేనీ అక్కడ లేరని అధికారిక వర్గాలు తెలిపాయి. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌పై పోరాటాన్ని ప్రారంభించామని పేర్కొనగా, పెంటగాన్ దీనికి 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' అని పేరు పెట్టింది. మరోవైపు ఇరాన్ నుంచి ఎదురవుతున్న అస్తిత్వ ముప్పును ఎదుర్కోవడమే లక్ష్యంగా తాము దాడులకు దిగామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు.

40 మంది విద్యార్థులు మృతి!


మరోవైపు ఇజ్రాయెల్-అమెరికా చేసిన దాడుల్లో దక్షిణ ఇరాన్‌లోని బాలికల పాఠశాలలో 40 మంది విద్యార్థులు మరణించారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని మినాబ్ నగరంలో ఈ దాడి జరిగిందని ఐఆర్ఎన్ఏ పేర్కొంది. వాస్తవానికి ఈ సిటీలో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్‌కు చెందిన ఒక స్థావరం ఉంది. కాగా, విద్యార్థినిల మృతి వార్తపై ఇప్పటి వరకు అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఎలాంటి ప్రతిస్పందన రాలేదు.

గగనతలాన్ని మూసేసిన పశ్చిమాసియా దేశాలు

యుద్ధవాతావరణం కారణంగా ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లు తమ గగనతలాన్ని మూసివేశాయి. దీనితో ప్రపంచవ్యాప్తంగా అనేక విమాన సర్వీసులు రద్దు అయ్యాయి.

# 'భయం గుప్పిట్లో బతుకుతున్నాం, త్వరగా భారత్‌కు తీసుకెళ్లండి'

## - మోదీకి ఇరాన్‌లోని భారతీయ విద్యార్థుల విన్నపాలు



'భయం గుప్పిట్లో బతుకుతున్నాం, మమ్మల్ని త్వరగా భారత్‌కు తీసుకెళ్లండి' అని ప్రధాని మోదీని కోరుతూ ఇరాన్‌లోని భారత విద్యార్థులు సోషల్ మీడియా సందేశాలను పెట్టారు. ఇదే అంశంపై భారత ప్రధానికి భారతీయ విద్యార్థి సంఘాలు లేఖలు రాశాయి. శనివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా ఇజ్రాయెల్, అమెరికా సైన్యాలు ఇరాన్‌పై భీకర దాడులు చేస్తున్నాయని పేర్కొన్నాయి. ఎటు చూసినా బాంబులు, మిస్సైళ్లు, డ్రోన్లు పేలిన శబ్దాలే వినిపిస్తున్నాయని, ఎలాగైనా తమను రక్షించి ఇరాన్ నుంచి ఇండియాకు తీసుకెళ్లాలని విన్నవించుకున్నాయి. ఈవిధంగా ప్రధాని మోదీని సాయం కోరుతూ విద్యార్థి సంఘాలు, ఇరాన్‌లోని భారతీయ విద్యార్థులు రాసిన లేఖలు, సందేశాల్లోని కీలక వివరాలతో కథనమిది.

మమ్మల్ని త్వరగా ఇండియాకు తీసుకెళ్లండి

'ఇరాన్‌లో ఇప్పుడు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నెక్ట్స్ ఏం జరుగుతుందో మేం ఊహించలేకపోతున్నాం. పరిస్థితి ఇంకా దారుణంగా తయారయ్యే వరకు వెయిట్ చేయొద్దు. మమ్మల్ని వీలైనంత త్వరగా ఇక్కడి నుంచి ఇండియాకు తీసుకెళ్లమని కోరుతున్నాం. త్వరగా ఇరాన్ నుంచి బయటపడేందుకు మాకు సాయం చేయండి చాలు' అని టెహ్రాన్‌లో ఉంటున్న ఓ భారతీయ విద్యార్థిని వీడియో సందేశాన్ని విడుదల చేసింది. ఆమె గొంతులో ఆందోళన, భయం, వణుకు స్పష్టంగా కనిపించాయి. ఆ విద్యార్థిని రికార్డు చేసిన వీడియోలో భారీ పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించాయి.

భయంభయంగా బతుకుతున్నాం కాపాడండి

'ఇరాన్‌లో మేం అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని భయంభయంగా బతుకుతున్నాం. టెహ్రాన్‌లో చాలాచోట్ల బాంబుదాడులు జరిగాయి. ఉదయం నుంచీ ఆ ఎటాక్స్ కొనసాగుతున్నాయి. దీంతో మాకు భయమేస్తోంది. ఇరాన్ నుంచి వెళ్లిపొమ్మని గతంలోనే మాకు భారతీయ ఎంబసీ అడ్వైజరీ ఇచ్చింది. కానీ ఇక్కడి యూనివర్సిటీ వాళ్లు పరీక్షలు పూర్తయ్యాకే వెళ్లమని అంటున్నారు. అందువల్లే ఇరాన్‌లో ఉండిపోయాం. ఈ యుద్ధం ఆగినా, కొనసాగినా, ముందుగా మమ్మల్ని ఇండియాకు తీసుకెళ్లండి. ఇదే మేం భారత ప్రభుత్వాన్ని కోరుకునేది' అని పేర్కొంటూ ఇరాన్‌లోని ఉర్మియా యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మెహక్ హుస్సేన్ తెలిపారు.

భారతీయ విద్యార్థులను ఇరాన్ నుంచి తీసుకురావాలి

'యుద్ధ పరిస్థితులు ఉన్నందున ఇరాన్‌లోని యూనివర్సిటీలు ఇప్పుడు పరీక్షలను రద్దు చేశాయి. దయచేసి అక్కడున్న భారతీయ విద్యార్థులను త్వరగా ఇండియాకు తీసుకురావాలి. ఈ దిశగా ప్రధాని మోదీ చొరవచూపాలి' అని ఆలిండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మహ్మద్ మోమిన్ ఖాన్ కోరారు.

'మోదీజీ – భారతీయ విద్యార్థుల ప్రాణాలను కాపాడండి'

'దయచేసి ఇరాన్‌లోని భారతీయ విద్యార్థుల ప్రాణాలను కాపాడండి. అక్కడి నుంచి వాళ్లందరినీ సురక్షితంగా భారత్‌కు తీసుకురండి. ఇరాన్‌లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. అక్కడ మొబైల్ ఫోన్, కమ్యూనికేషన్ సర్వీసులను కూడా ఆపేశారు. రానున్న రోజుల్లో ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికా సైనిక ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయని అనిపిస్తోంది'

'దయచేసి ప్రధాని మోదీ స్పందించాలి. మానవతా సాయాన్ని అందించే విషయంలో యావత్ ప్రపంచంలో ప్రధాని మోదీకి ఖ్యాతి ఉంది. విదేశాల్లోని భారతీయుల ప్రాణాలను, గౌరవాన్ని, కెరీర్‌ను కాపాడటానికి అత్యధిక ప్రాధాన్యతను ప్రధాని మోదీ ఇవ్వాలి. ఇందుకోసం ఆయన చొరవ చూపాలని కోరుకుంటున్నాం' అని పేర్కొంటూ ప్రధాని మోదీకి జమ్మూకశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ (జేకేఎస్ఏ) నేషనల్ కన్వీనర్ నాసిర్ ఖుయెహామీ లేఖ రాశారు.

నా కూతురితో మాట్లాడటం అదే చివరిసారి

'నా కూతురు ఇరాన్‌లోనే చదువుతోంది. గత నెలలో ఇరాన్‌లో బాగా అల్లర్లు జరిగాయి. చాలామంది చనిపోయారు. దీంతో అక్కడి భారత ఎంబసీ అడ్వైజరీ ప్రకారం, నా బిడ్డ జనవరి నెలలోనే ఇండియాకు వచ్చింది. గతవారమే మళ్లీ ఇరాన్‌కు వెళ్లింది. అప్పటి నుంచి నా కూతురితో మాట్లాడుదామంటే ఫోన్ కలవడం లేదు. అక్కడ మొబైల్ ఫోన్ సర్వీసులను తరచుగా బంద్ చేస్తున్నారట. నిన్ననే నా బిడ్డతో మాట్లాడాను. ఆమెతో మాట్లాడటం అదే చివరిసారి. ఇప్పుడు యుద్ధం మొదలైంది కదా. ఇరాన్‌కు ఫోన్ కాల్స్ కలవడం లేదు. చాలా టెన్షన్‌గా ఉంది. భయంగా ఉంది. భారత ప్రభుత్వం మా పిల్లలను కాపాడి ఇండియాకు తీసుకొస్తే రుణపడి ఉంటాం' అని జమ్మూకశ్మీరులోని శ్రీనగర్‌కు చెందిన ఓ విద్యార్థిని తండ్రి హైదర్ చెప్పుకొచ్చారు.

2వేల మందికిపైగా ఎంబీబీఎస్ విద్యార్థులు కశ్మీరీలే

ఇరాన్‌లో ఎంబీబీఎస్ చేస్తున్న భారతీయ విద్యార్థుల్లో దాదాపు 2వేల మందికిపైగా జమ్మూకశ్మీరు వాస్తవ్యులే. ఈ స్టూడెంట్స్‌కు మార్చి 5న ఉలూమ్ పాయా (కాంప్రెహెన్సివ్ బేసిక్ సైన్స్ ఎగ్జామినేషన్) ఉంది. భారతీయ పౌరులంతా ఇరాన్ విడిచి వెళ్లిపోవాలని ఫిబ్రవరి 23న టెహ్రాన్‌లోని భారత ఎంబసీ కీలక అడ్వైజరీని జారీ చేసింది. భారతీయ ఎంబీబీఎస్ విద్యార్థులు మార్చి 5న జరగనున్న ఉలూమ్ పాయా పరీక్షను రాసేందుకే ఇరాన్‌లో ఆగిపోయారు.

ఈ పరీక్షను వాయిదా వేయాలని భారతీయ స్టూడెంట్స్ చేసిన విన్నపాన్ని యూనివర్సిటీ అధికార వర్గాలు తిరస్కరించాయి. ఈవిధంగా ఇరాన్‌లో ఇరుక్కుపోయిన తమ పిల్లలను కాపాడాలని భారతీయ విద్యార్థుల తల్లిదండ్రులు కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీని కోరుతున్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సర్వీసులు, ఇంటర్నెట్ సర్వీసులు ఆగిపోయాయి. దీంతో కనీసం తమ పిల్లల యోగక్షేమాలను తెలుసుకునే ఛాన్స్ విద్యార్థుల తల్లిదండ్రులకు లేకుండాపోయింది.

# అజిత్ పవార్ మృతి... బారామతి విమాన ప్రమాద కారణాలపై ప్రాథమిక నివేదిక



బారామతి విమాన ప్రమాద దర్ఘటనపై విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. నెల రోజుల క్రితం జరిగిన ఈ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన సమయంలో బారామతిలో విజిబిలిటీ తక్కువగా ఉందని, రన్‌వేపై మార్కింగులు మసకబారాయని నివేదిక పేర్కొంది. అక్కడ కంకర కూడా ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో అనియంత్రిత ఎయిర్ ఫీల్డులు భద్రతా ప్రమాణాలు పాటించేలా సంబంధిత వర్గాలకు డీజీసీఏ సూచనలు చేయాలని ఏఏఐబీ సిఫార్సు చేసింది.ఆరోజు కంట్రోల్ టవర్‌ను ఎఫ్‌టీవోలోని ఓ గ్రౌండ్ ఇన్‌స్ట్రక్టర్ నడిపించారని, ల్యాండింగ్ సమయంలో పైలట్లతో కమ్యూనికేట్ చేశారని నివేదికలో ఏఏఐబీ పేర్కొంది. విమానం రన్ వేను సమీపిస్తున్న సమయంలో పైలట్లు విజిబిలిటీ గురించి ఆరా తీశారని తెలిపింది. 3,000 మీటర్లుగా ఉందని టవర్ నుంచి సమాధానం వచ్చిందని పేర్కొంది.ఆ తర్వాత ల్యాండింగ్‌కు క్లియరెన్స్ వచ్చిందని, అయితే వీఎఫ్ఆర్ ఆధారిత విమానానికి ల్యాండింగ్ కోసం కనిష్ఠంగా 5,000 మీటర్ల విజిబిలిటీ అవసరమని పేర్కొంది. ప్రమాద సమయంలో ఇది తక్కువగా ఉందని తెలిపింది. రన్ వే రీకార్పెటింగ్ పనులు కూడా చివరిసారి 2016లో చేశారని, దీనితో మార్కింగ్స్ మసకబారినట్లు పేర్కొంది. రన్ వేపై కంకర రాళ్లు కూడా గుర్తించినట్లు తెలిపింది.బారామతి విమాన ప్రమాద ఘటనలో కాక్ పిట్ వాయిస్ రికార్డర్ ధ్వంసమైందని, ఈ క్రమంలో నేషనల్ ట్రాన్స్ పోర్టు సేఫ్టీ బోర్డు సాయంతో సాలిడ్ స్టేట్ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ నుంచి డేటాను డౌన్ లోడ్ చేస్తామని, దానిని విశ్లేషిస్తామని ఏఏఐబీ తెలిపింది.

# దట్టమైన అడవుల్లోకి సఫారీ

**అనగనగా ఓ ఊరు.. పచ్చదనం దండిగా ఉన్న ప్రాంతం.. కాలక్రమంలో ఆ ఊరు పట్టణమైంది.. మహానగరమైంది.. ఆ తర్వాత రాష్ట్ర రాజధానిగా అవతరించింది.. ఇంకేముంది.. నగరీకరణ పుణ్యాన ఆ ఊరు అందం పోయిందనుకుంటాం.. అక్కడ పచ్చదనం కనుమరుగైందని భావిస్తాం. కానీ, ఈ నగరంలో ఓ వనం వెలిసింది. దట్టమైన అడవి పుట్టుకొచ్చింది. అందులోకి పులులొచ్చాయి. ఎలుగులు వచ్చాయి. సింహాలు వచ్చాయి. ఇప్పుడు వాటిని చూసేందుకు పర్యాటకులూ వస్తున్నారు.. ఆ సంగతులు తెలుసుకుందాం..**





సాధారణంగా సఫారీ అనగానే ఎవరైనా ఎక్కడికి వెళ్తారు? దట్టమైన అడవుల్లోకి! కానీ, ఇప్పుడు మనం నగరం నడిబొడ్డున సఫారీ చేయబోతున్నాం. పులులు, సింహాలు, ఎలుగుబంట్లు, జింకలు, దుప్పులు ఇంకా ఎన్నో! అలాగని ఇది జంతు ప్రదర్శనశాల కాదు. సిసలైన, దట్టమైన అభయారణ్యం. ఓ రాష్ట్ర రాజధానిలో ఇది ఉందంటే సంభ్రమాశ్చర్యాలకు లోనవుతాం. మనం మాట్లాడుకుంటున్నది నయా రాయ్‌పూర్ గురించి. ఛత్తీస్‌గఢ్ రాజధాని నగరమిది. జనారణ్యం మధ్యలో 800 ఎకరాల్లో విస్తరించిన అడవి పేరు 'నందన్‌వన్'.

రాయ్‌పూర్‌కు 35 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఒకప్పుడు నగర శివారులో ఉండేదీ వనం. విస్తీర్ణమూ తక్కువే! ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత.. రాయ్‌పూర్ రాజధానిగా ఏర్పడిన తర్వాత.. ఈ ప్రాంతం నలుదిశలా అభివృద్ధి చెందింది. నయా రాయ్‌పూర్ రాజధాని శోభను సంతరించుకునే క్రమంలో ఖారున్ నదీ తీరంలోని నందన్‌వన్‌ని విస్తరించాలని భావించింది అక్కడి ప్రభుత్వం. అలా మానవ నిర్మిత అందాల వనం విస్తీర్ణం 800 ఎకరాలకు చేరింది. 2016లో ప్రారంభమైంది. అడవి పెరిగితే మాత్రం.. అందులోకి వన్యమృగాలు రావాలని ఏముంది? ఒకప్పుడు మినీ జూగా ఉన్న నందన్‌వన్‌లోకి గాయపడిన, దారితప్పిన జంతువులను తీసుకొచ్చి ఉంచేవారు. ఇప్పుడక్కడో జంతులోకం కనిపిస్తుంది. ప్రత్యేకంగా జోన్లు ఏర్పాటు చేసి వన్యమృగాలు స్వేచ్ఛగా విహరించే ఏర్పాటు చేశారు. అనతికాలంలోనే పులులు, సింహాలు, ఇతర జంతువులతో అరుదైన జీవ వైవిధ్యాన్ని సంతరించుకుంది. ఈ అడవిని చూసేందుకు పర్యాటకుల రాక మొదలైంది. సెలబ్రిటీలు సైతం వచ్చి సేదతీరడం మొదలైంది. అప్పట్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓ పులిని ఫొటో తీస్తున్న ఛాయాచిత్రం వైరల్ అయింది గుర్తుందా? అది నందన్‌వన్‌లోనిదే. వనంలో విహరించడానికి, జంతు ప్రపంచాన్ని చుట్టి రావడానికి నాలుగు రకాల సఫారీలు అందుబాటులోకి తెచ్చారు.

**ఎలుగుల చుట్టూ:** బేర్ సఫారీ నందన్‌వన్‌లో ప్రత్యేకం. ఐదు రకాలకు చెందిన ఎలుగులను ఇందులో చూడొచ్చు. యాభై ఎకరాల్లో విస్తరించి ఉన్న ఎలుగుబంట్ల జోన్‌లో బస్సులో విహరిస్తూ.. వాటి విన్యాసాలను చూడొచ్చు.

**చేరుకునేదిలా:** రాయ్‌పూర్ నుంచి 25 కి.మీ. దూరంలో ఉన్న నయా రాయ్‌పూర్ మధ్యలో ఉంటుంది నందన్‌వన్. సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు రైళ్లున్నాయి. అక్కడి నుంచి బస్సులు, ట్యాక్సీల్లో నందన్‌వన్ చేరుకోవచ్చు.

హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు ఉన్నాయి.

**సింహం ముందు బోనులో:** సాధారణంగా బోనులో ఉన్న సింహాన్ని చూడాలంటేనే కాస్త భయం కలుగుతుంది. అదే బోనులో ఉండి.. సింహాన్ని చూడాలంటే.. మన కళ్ల ముందు వనరాజు ఘనంగా విహరిస్తుంటే.. ఎలా ఉంటుందో ఊహించుకోండి. లయన్ సఫారీలో భాగంగా 50 ఎకరాల్లో విస్తరించిన సింహాల అడ్డాను చుట్టి రావొచ్చు. చిట్టి సింహాల సరదా ఆటలను చూడొచ్చు. పెద్ద సింహం దర్పాన్ని దర్శించవచ్చు. జూలు విదిల్చిన మృగరాజు హుందాతనాన్ని దగ్గరగా చూడొచ్చు.

**పులులను దగ్గరగా:** నందన్‌వన్‌లో అందరినీ ఆకర్షించేది టైగర్ సఫారీ. మృగాలు దాడి చేయకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేసిన బస్సులో సఫారీ ఉంటుంది. అయినా.. గంభీరంగా అడుగులు వేసే పులిని దగ్గరగా చూడాలంటే కాస్త ధైర్యం కావాలి. దట్టమైన అడవి మధ్యలో రాజసంగా కూర్చున్న పులి కంటపడగానే ఆశ్చర్యం కలుగుతుంది. అందులో నుంచి తేరుకోకముందే మరో పులి గాండ్రిస్తూ అటుగా వస్తుంది. ఇలా పులుల లోకంలో కాసేపు విహరించి మరపురాని జ్ఞాపకాలను తోడు తెచ్చుకోవచ్చు.

**చుట్టుపక్కల**

మనదేశంలో ప్రణాళిక బద్ధంగా నిర్మించిన నగరాల్లో రాయ్‌పూర్ ఒకటి. ఈ ఆధునిక పట్టణంలో పర్యాటక ఆకర్షణలు ఎన్నో ఉన్నాయి. వివేకానంద సరోవర్, గాంధీ ఉద్యానవనం, సెంట్రల్ పార్క్, దూధాధారీ ఆలయం తదితర ప్రాంతాలు నగర పరిసరాల్లోనే ఉంటాయి. ఛత్తీస్‌గఢ్ ఖజురహోగా పేరొందిన భోరందేవ్ ఆలయం.. రాయ్‌పూర్‌కు 135 కి.మీ. దూరంలో ఉంటుంది. అపురూప శిల్ప సంపద ఈ ఆలయం సొంతం.

**హరిణ ప్రపంచం:** ఈ వనంలో వందల సంఖ్యలో శాఖాహార జంతువులు ఉన్నాయి. జింకలు, దుప్పులు, రకరకాల హరిణాలు వందల సంఖ్యలో విహరిస్తుంటే.. చూడటానికి రెండు కళ్లు సరిపోవు. రెండు కిలోమీటర్లు సాగే హెర్బివోర్ సఫారీలో వనజీవుల స్వేచ్ఛాజీవనాన్ని చూసి మురిసిపోకుండా ఉండలేం.


సఫారీ ధర రూ.300 (ఏసీ బస్సు), రూ.200 (నాన్ ఏసీ బస్సు)

పిల్లలకు (6-12 ఏళ్లు) రూ.100 (ఏసీ బస్సు), రూ.50 (నాన్ ఏసీ బస్సు)

ఆరేళ్లలోపు చిన్నారులకు ఉచితం


ఈ వనంలోనే బోటింగ్ సౌకర్యమూ ఉంది. 130 ఎకరాలు విస్తరించిన సరస్సులో విహారం అద్భుతంగా ఉంటుంది. వలస వచ్చిన పక్షుల సోయగాలనూ చూడొచ్చు.

సఫారీ తర్వాత మొసళ్ల ఎన్‌క్లోజర్ సందర్శించవచ్చు. అడవిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్నారు.



# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





**తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్-కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.**

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.

కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది. అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు.

**బాబా జయంతికి..**

ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# సక్సెస్ లోడింగ్!





తయారీ రంగంలో ఇప్పటికీ పురుషులదే పెత్తనం. అందులోనూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో మగవారిదే ఆధిపత్యం. ఈ రెండు పరిమితులనూ అధిగమించి.. అమెరికా మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని అందుకున్నారు రష్మి వడ్లకొండ.

మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించే రోజు ఎంతో దూరం లేదంటారు రష్మి వడ్లకొండ. ఈ యువతి వృత్తిరీత్యా మెకానికల్ ఇంజినీర్. ఉత్పాదక రంగంలో తమదైన ప్రతిభ కనబరుస్తూ.. నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్న మహిళలకు అమెరికాలోని ద మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏటా 'ఉమెన్ మేక్' అవార్డులను అందజేస్తుంది. తాజాగా ఐర్లాండ్ వేదికగా జరిగిన సదస్సులో ఈ ఏడాదికిగాను ఆ పురస్కారం సాధించి ఎమర్జింగ్ లీడర్‌గా నిలిచారు రష్మి.

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ కేంద్రంగా పనిచేస్తున్న ట్రేన్ టెక్నాలజీస్‌లో రష్మి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్రీడీ ప్రింటింగ్‌లో ఆ సంస్థకు తను సాంకేతిక సలహాదారు. దాంతోపాటే, క్యాంపస్ నుంచి అప్పుడే బయటికొచ్చిన యువ ఇంజినీర్లకూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉమెన్ ఇన్ మాన్యుఫ్యాక్చరింగ్ (డబ్ల్యూఐఎమ్) అసోసియేషన్ సౌత్ కరోలినా చాప్టర్‌కు వైస్ చైర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఇంటర్నల్ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా.. ఈ రంగంలోకి వచ్చే మహిళలను ప్రోత్సహిస్తున్నారు. పట్టుదలతో పనిచేస్తే పురుషులతో పోటీపడటం అసాధ్యం కాదని భరోసా ఇస్తారామె. రష్మి నాయకత్వ ప్రతిభను ట్రేన్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైరీడ్ మాగ్ననెర్ కొనియాడారు కూడా.

**పక్కా హైదరాబాదీ**

రష్మి నేపథ్యమంతా హైదరాబాద్ చుట్టూనే తిరుగుతుంది. ఇక్కడే పుట్టిపెరిగారామె. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చేశారు. కొంతకాలం క్యాంపస్‌లోనే రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేశారు. తర్వాత సైయెంట్ టెక్నాలజీస్‌లో ఏడాదిపాటు ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికా వెళ్లి నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ చదివారు. 'ఓ కొత్త వస్తువుకు రూపం ఇవ్వడం అనేది.. ఓ జీవికి ప్రాణం పోసినంత గొప్ప పని. బాల్యం నుంచీ నన్ను కొత్తకొత్త ఆవిష్కరణలు ఆకట్టుకునేవి. భిన్నంగా ఆలోచించేలా ప్రేరేపించేవి. వైద్యం, సాహిత్యం, రాజకీయం.. ఇలా అన్ని రంగాల్లో మహిళలు రోల్ మోడల్‌గా ఉన్నారే? ఇక్కడ మాత్రం ఎందుకులేరనే ప్రశ్న వెంటాడేది. అదే నాతో మెకానికల్ ఇంజినీరింగ్ వైపు అడుగులు వేయించింది' అంటారు రష్మి.

కూతురి తపనను కన్నవారూ అర్థం చేసుకున్నారు. తమవంతుగా ప్రోత్సహించారు. సివిల్, మెకానికల్, ట్రిపుల్-ఈ వంటి కోర్సులలో యువతులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. తను చదువుకునే రోజుల్లోనూ అంతే. క్లాస్‌రూమ్‌లో అమ్మాయిల సంఖ్య పదిహేను లోపే. మాస్టర్స్ చదువుతున్న రోజుల్లోనూ అదే పరిస్థితి. పదిమంది విద్యార్థులు ఉంటే.. తానొక్కతే అమ్మాయి. అసలే క్లిష్టమైన సబ్జెక్ట్, దానికితోడు ఒంటరిననే భావన. అన్నీ వదిలేసి ఇంటికి రావాలనే ఆలోచన వచ్చేదట. అదీ తాత్కాలికమే. అంతలోనే గుండెనిండా ఆత్మవిశ్వాసం నింపుకొనేవారామె. మెటల్ ఎడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో లోతైన అధ్యయనం చేశారు.

మాస్టర్స్ తర్వాత ట్రేన్ టెక్నాలజీస్‌లో ఉద్యోగం రష్మి జీవితంలో ఓ మలుపు. ఓ మామూలు ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించి.. కంపెనీకి అవసరమైన సాంకేతికతను అందించే స్థాయికి చేరుకున్నారు. వివక్షకు తావులేకుండా మహిళలకు అవకాశాలు కల్పిస్తే కంపెనీలైనా, కుటుంబాలైనా వృద్ధి చెందుతాయి. అప్పుడే, మహిళల సత్తా వెలుగులోకి వస్తుంది. అమెరికాలో, భారత్‌లో.. ఈ విషయంలో జరగాల్సింది చాలా ఉంది' అంటారు రష్మి ఆశావాదం ప్రతిధ్వనించేలా. అవును. తను చెప్పినట్టు.. ముందుంది మంచికాలం.

**తనవైన అభిరుచులు**

'రష్మికి యోగా అంటే ప్రాణం. 'ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన మనసు యోగాతోనే సాధ్యం' అంటారామె. తను ఫ్యాషన్ ప్రేమికురాలు. ట్రెండ్స్‌ను ఇష్టపడతారు. కొత్త ధోరణులను సాధికారికంగా విశ్లేషించగలరు కూడా. అప్పుడప్పుడూ ర్యాంప్ మీద మెరుపులు మెరిపిస్తారు. 'రేపటి తరం కోసం.. అందులోనూ మహిళల కోసం తయారీ రంగానికి సువిశాలమైన మార్గాన్ని సిద్ధం చేద్దాం' అంటూ పిలుపునిస్తారు రష్మి.

# పాదాల్లో పగుళ్లు వేధిస్తున్నాయా.. అయితే ఈ చిట్కాలు మీ కోసమే



అందంగా కనిపించడం కోసం చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మెరిసే చర్మం కోసం క్రీములు, లోషన్‌లు రుద్దుతుంటారు. హెయిర్ కటింగ్‌లో, వస్త్రధారణలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పాదాల సంరక్షణను మాత్రం గాలికి వదిలేస్తుంటారు. కానీ, సుతిమెత్తగా ఉండాల్సిన పాదాలలో పగుళ్లు వస్తే తీవ్రంగా బాధిస్తాయి. అయితే, కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో చూద్దామా..?

**పాద సంరక్షణకు చిట్కాలు..**

1. నోటి శుభ్రత కోసం ఉపయోగించే మౌత్‌వాష్ పౌడర్ చర్మానికి తేమను అందిస్తుంది. ఒక వెడల్పాటి బకెట్‌లో కొంచెం మౌత్‌వాష్ పౌడర్, నీళ్లు కలిపి అందులో పాదాలను 15 నిమిషాలపాటు ఉంచాలి. తర్వాత వేరే నీళ్లతో పాదాలను శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

2. యాంటీ మైక్రోబయల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె పగిలిన పాదాలకు చక్కని మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. పాదాలకు పగుళ్లు ఉన్నచోట కొద్దిగా తేనె రాసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తే పాదాలకు నిగారింపు వస్తుంది.

3. కొబ్బరి నూనె కూడా పొడి చర్మానికి తేమను అందించి తాజాగా మారుస్తుంది. రాత్రిపూట నిద్రపోయే ముందు పాదాలకు కొబ్బరి నూనె రాసుకుంటే పగుళ్ల బాధ తగ్గుతుంది.

4. సాధారణంగా ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల కూడా పాదాల్లో పగుళ్లు వస్తాయి. అలాంటప్పుడు వెనిగర్ కలిపిన నీటిలో పాదాలను కొద్దిసేపు ఉంచితే పగుళ్లు తగ్గి ఉపశమనం లభిస్తుంది.

5. అదేవిధంగా పగిలిన పాదాలకు ఓట్‌మీల్, పాల మిశ్రమం కూడా మంచి ఔషధంగా పనిచేస్తుంది. ప్రతివారం ఈ మిశ్రమాన్ని పాదాలకు రాసుకుంటే పగుళ్లు మాయమవుతాయి.


# పబీబెన్.కామ్



షార్క్ ట్యాంక్.. సోనీ లివ్‌లో టెలికాస్ట్ అవుతున్న ఓ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్. ఐఐటీలు, ఐఐఎమ్‌ల పట్టభద్రులు ఆ వేదిక మీద బిజినెస్ ఐడియాలను పంచుకుంటారు. తమ ప్రణాళికలు వివరిస్తారు. అంకెల మంత్రమేసి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తారు. పబీబెన్‌లాంటి మహిళలు అక్కడి దాకా రావడం అరుదు. పబీబెన్.. నిరక్షరాస్యురాలు. గుజరాత్, కచ్ ప్రాంతంలోని ఓ మారుమూల పల్లెలో పుట్టింది. పేదరికం మధ్య పెరిగింది. పశువులు మేపేందుకు వెళ్లేది. వెళ్తూ వెళ్తూ కాలక్షేపానికి ఎంబ్రాయిడరీ సామగ్రి తీసుకెళ్లేది. బట్టల మీదే కాదు, అలంకరణ వస్తువుల మీదా ముచ్చటగా ఎంబ్రాయిడరీ చేయగలదు తను. నీలేశ్ థాపర్ అనే వ్యాపారవేత్తకు పబీబెన్ పనితనం గురించి తెలిసింది. తనే చొరవ తీసుకుని ఆమెతో ఓ కంపెనీ పెట్టించాడు. ఇప్పుడు ఆ సంస్థలో యాభైమంది ఎంబ్రాయిడరీ నిపుణులు ఉన్నారు. షార్క్ ట్యాంక్ వేదికపై.. పబీబెన్ ఆలోచనలు నచ్చి యాభై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు ఓ ఇన్వెస్టర్. ప్రస్తుతం పబీబెన్.కామ్ వార్షిక టర్నోవర్ రూ. రెండు కోట్లు. 'సిగ్గు పడకండి. మొహమాటం వద్దు. భయపడొద్దు. మీ కలల్ని నిజం చేసుకోండి' అని తోటి మహిళలకు సలహా ఇస్తారు పబీబెన్.

# ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ఎందుకొస్తుంది? ఇది అంత ప్రమాదమా?

**గర్భధారణ అనే ప్రక్రియ.. అండంతో శుక్రకణం కలిశాక, అది పిండంగా ఏర్పడ్డ సమయం నుంచి మొదలవుతుంది. అండంతో శుక్రకణం కలవడాన్ని 'ఫలదీకరణ' అంటారు. ఫలదీకరణ జరిగాక ఏర్పడ్డ పిండం గర్భసంచిలో పెరగాలి. కానీ, కొన్ని సందర్భాల్లో గర్భసంచిలో కాకుండా.. దాని పరిసరాల్లో పిండం పెరగడాన్ని 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ' అంటారు. అండాశయం (ఓవరీస్) నుంచి అండాన్ని గర్భసంచిలోకి వచ్చేలా తోడ్పడే ట్యూబ్స్‌ను 'ఫెలోపియన్ ట్యూబ్స్' అంటారు. కొన్ని సందర్భాల్లో పిండం గర్భసంచిలో బదులు ఈ ఫెలోపియన్ ట్యూబుల్లో పెరగడంతోపాటు ఒక్కోసారి అండాశయాల్లో (ఓవరీస్), కాస్తంత కిందికి వస్తే గర్భాశయ ముఖద్వారంలో.. ఒక్కోసారి కడుపులో కూడా పెరగవచ్చు. ఈ సమస్యనే 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ'గా వ్యవహరిస్తారు.**



ఇలాంటి సందర్భాల్లో సాధారణ గర్భధారణలోలా పిండం ఏర్పడటం, ఆ తర్వాత అది శిశువుగా రూపొందే ప్రక్రియ జరగదు. ఫలితంగా ఆ పిండంలో మనుగడ కొరవడుతుంది. అంతేకాదు.. ఒక్కోసారి అరుదుగా తల్లిలో రక్తస్రావానికి కారణమై, ఆమెకు కూడా ముప్పు తెచ్చిపెడుతుంది.

**లక్షణాలు :**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. అయితే కొంతమందిలో గర్భధారణలో కనిపించినట్టే పీరియడ్స్ ఆగిపోవడం, వికారం, వాంతులు కనిపిస్తాయి. అంతేకాదు.. మామూలుగా తమకు తాముగా చేసుకునే ప్రెగ్నెన్సీ పరీక్షల్లోనూ ఫలితాలు 'పాజిటివ్' అని వస్తాయి. అయితే, మామూలుగా పిండం ఎదుగుదల గర్భసంచిలో మాత్రమే ఉంటుంది. కానీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో పిండం ఎక్కడో గర్భసంచి బయట ఏర్పడుతుంది. కాబట్టి, పిండం ఎదుగుదల నార్మల్‌గా ఉండదు.

ఎప్పుడు అనుమానించాలి? డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి అంటే?

- ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించడానికి తోడ్పడే కొన్ని లక్షణాలు ఇలా వ్యక్తమవుతాయి.
- తొలిదశల్లో యోని నుంచి రక్తస్రావం కావడం, పొత్తికడుపులో నొప్పి రావడం ద్వారా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించాలి.
- తల తేలికైపోయిన ఫీలింగ్‌తోపాటు స్పృహ తప్పవచ్చు.
- భుజం నొప్పి కూడా కనిపించవచ్చు.
- ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణం డాక్టర్‌ను కలవాలి.

**ఎవరెవరిలో ముప్పు ఉంటుందంటే?**

- మొదట ఒకసారి ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వచ్చి ఉన్నవాళ్లలో మరోసారి కూడా వచ్చే అవకాశముంది.
- జీవిత భాగస్వామి నుంచి గనేరియా, క్లమీడియా వంటి కొన్ని లైంగిక సంబంధిత ఇన్ఫెక్షన్లు సోకిన మహిళల్లో ఈ ముప్పు కనిపించవచ్చు.
- సంతాన సాఫల్యత కోసం చికిత్సలు తీసుకుంటున్నవారిలో.
- ఫెలోపియన్ ట్యూబుల్లో లోపాలుండి, వాటిని సరిదిద్దేందుకు శస్త్రచికిత్స తీసుకున్నవారిలో.
- పొగతాగే అలవాటు ఉన్న మహిళల్లో ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి అవకాశాలు ఎక్కువ.

**ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్లు**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ చాలావరకు ఫెలోపియన్ ట్యూబుల్లో పెరుగుతుంది. ఆ పెరుగుదలకు తగినట్లుగా సాగలేక ట్యూబులు గాయపడవచ్చు. ఫలితంగా గాయపడ్డ ట్యూబుల్లోంచి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ఇలా ఆగకుండా అయ్యే రక్తస్రావంతో ఒక్కోసారి తల్లి ప్రాణానికే ముప్పు రావచ్చు.

**నివారణ**

- పొగతాగే అలవాటుకు పూర్తిగా దూరంగా ఉండటం. ఇది ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ నివారణకే కాదు.. అనేక ఇతర అనారోగ్యాలనూ నివారిస్తుంది.
- లైంగిక సంబంధాల వల్ల సంక్రమించే వ్యాధులను నిర్ధారించడం
- ముందస్తుగా చేసే నిర్ధారణ మరియు చికిత్స ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో చాలా ముఖ్యం.

# రారండోనేషియా

## అద్భుత ద్వీపాల్లో.. ఆసియా ఆటలు






హిందూ మహాసముద్రంలో తేలియాడుతున్నట్లుండే ఆ దీవులు.. ఒకప్పుడు భరతఖండంలో అంతర్భాగాలే!
లెక్కలేనన్ని ద్వీపాలు.. లెక్కకు మిక్కిలి అగ్నిపర్వతాలతో నిండిన ఆ దేశమే.. ఇండోనేషియా!
ఆనందాలకు, ఆహ్లాదాలకు, అద్భుతాలకు ఆలవాలమైన ఆ దేశం ఇప్పుడు ఆసియా క్రీడలకు ఆతిథ్యమిస్తోంది.. అందరినీ రారమ్మంటోంది.
ఇండోనేషియా 17,000 దీవుల సముదాయం. వీటిలో పేరు తెలియని, జనసంచారం లేని దీవులే ఎక్కువ. మిగిలిన దీవుల్లో పాతిక కోట్ల మందికిపైగా జీవనం సాగిస్తున్నారు. వీరిలో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డవారు ఎందరో. అందుకే ఈ దేశంలో ఎవరి భాష వారిది. ఎవరి సంస్కృతి వారిది. 300కు పైగా భాషలు వినిపిస్తాయి. అయినా 'భిన్నత్వంలో ఏకత్వం' ఇండోనేషియా జాతీయ విధానం. అందుకే, దీవులుగా విడిపోయినా.. దేశంగా కలిసి విరాజిల్లుతున్నాయి. భాషలు వేరుగా ఉన్నా.. జాతీయభావంతో మెలుగుతున్నాయి. హిందూత్వం, బౌద్ధమతాల ప్రాభవాన్ని చూసిన ఇండోనేషియాలో ఇప్పుడు 87 శాతానికిపైగా జనాభా ముస్లింలే! ఇన్ని ప్రత్యేకతలున్న అందాల దీవులకు ట్రావెలోకంలో ఘనమైన గుర్తింపు ఉంది. ఏటికేడు ఇక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది.

**ఉభయ వేదికలు..**
ఇండోనేషియా రాజధాని జకార్త, మరో ప్రముఖ నగరం పాలెంబ్యాంగ్ ఆసియా క్రీడలకు వేదికలుగా పర్యాటకులను ఆహ్వానిస్తున్నాయి. ఈ నెల 18 నుంచి సెప్టెంబరు రెండో తేదీ వరకు ఆతిథ్యమిస్తున్నాయి. జకార్త జావా ద్వీపంలో ఉంటుంది. ఆకాశాన్నంటే భవనాలు, ఆహ్లాదపరిచే ప్రకృతి అందాలు ఈ నగరం సొంతం. పార్క్‌లు, పబ్బులు, క్లబ్బులు అందరికీ అన్నీ ఉన్నాయిక్కడ. జకార్త నుంచి పాలెంబ్యాంగ్ సుమారు 620 కి.మీ దూరంలో ఉంటుంది. విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. మన హైదరాబాద్‌లోనే కాదు.. పాలెంబ్యాగ్‌లోనూ మూసీ నది ఉంది. ఈ మూసీపై ముక్కు మూసుకోకుండా విహరించవచ్చు. జకార్త, పాలెంబ్యాంగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన మైదానాలు పర్యాటకులను అబ్బురపరుస్తాయి.

**ఇంకా ఎన్నో..**
అద్భుత ప్రకృతి సంపత్తి కలిగిన ఇండోనేషియాలో మరెన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. సుమత్రా, జావా, న్యూగినియా, బాలీ, బాండా, టెర్నేట్ ఇలా ఎన్నెన్నో ద్వీపాలు. సముద్ర క్రీడలకు ఈ దీవులన్నీ అడ్డాలే! సర్ఫింగ్, స్కూబా డైవింగ్, బనానా రైడింగ్, స్నోర్కలింగ్ వంటి సాహస క్రీడలు పర్యాటకులకు వినోదాన్ని పంచుతాయి.

**డ్రాగన్స్ సామ్రాజ్యం..**
యునెస్కో హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు పొందిన ప్రదేశాలు ఇండోనేషియాలో ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి ఫ్లోర్స్ ద్వీపంలోని కొమొడో నేషనల్ పార్క్. ఇక్కడ పది అడుగుల పొడవుండే బల్లులు ఉంటాయి. కొమొడో డ్రాగన్స్‌గా పేరున్న ఈ బల్లులు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. డ్రాగన్స్ పార్క్ సమీపంలోని పింక్ బీచ్ తప్పకుండా సందర్శించాలి. గులాబి రంగులోని ఇసుక తిన్నెల్లో విహారం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**బాలీని మించిన భలే ద్వీపం**
ఇండోనేషియా అనగానే గుర్తొచ్చే పేరు బాలి. కానీ, దానిని తలదన్నే దీవులు, సందర్శనీయ స్థలాలు ఎన్నో ఉన్నాయిక్కడ. వాటిలో ఒకటి లాంబక్. ప్రకృతి సిద్ధమైన అందాలకు నెలవు ఈ ప్రాంతం. బీచ్‌లు, జలపాతాలు, అగ్నిపర్వతాలు ఎన్నో ఉన్నాయిక్కడ. లాంబక్ పరిధిలోని గిలి ద్వీపాలు హనీమూన్ స్పాట్‌గా పేరొందాయి. నీలాల నింగి.. నీలిరంగు సముద్ర జలాలు.. తెల్లని ఇసుక తిన్నెలు.. ఆహ్లాదకర వాతావరణం భలేగా ఉంటుంది. ఇక్కడి తీరంలో సర్ఫింగ్, స్కూబాడైవింగ్ ప్రత్యేకం.
జకార్త నుంచి లాంబక్‌కు విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయి.
జకార్త నుంచి లాబువన్‌బాజోకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి నుంచి మర పడవల్లో కొమొడో నేషనల్ పార్క్‌కు చేరుకోవచ్చు.

**రగులుతున్న బ్రహ్మపర్వతం**
ఇండోనేషియాలో మరో అందమైన దీవి జావా. ఇక్కడ ఎన్ని విశేషాలున్నా.. అందరి కళ్లూ.. బ్రోమో అగ్ని పర్వతంపైనే ఉంటాయి. తూర్పు జావా పరిధిలో సెమేరు నేషనల్ పార్క్ కొండలు, పర్వతాలతో ఉంటుంది. సెమేరు పర్వతానికి కాస్త దూరంలో పొగలు కక్కుతున్న బ్రోమో పర్వతం కనిపిస్తుంది. పర్వతాన్ని చుట్టుముట్టిన పొగలు మేఘాలను మరిపిస్తాయి. వాటి మధ్యలో బ్రోమో శిఖరాగ్రం నుంచి పొగలు వస్తూనే ఉంటాయి. ఒకప్పుడు ఈ పర్వతంపైకి ట్రెక్కింగ్ అవకాశం ఉండేది. ప్రస్తుతం నిషేధం కొనసాగుతుంది. ఇక్కడికి సమీపంలోని పెనంజకన్ పర్వతంపై ఉన్న వ్యూ పాయింట్ నుంచి బ్రోమో దర్పాన్ని దర్శించవచ్చు. మౌంట్ బ్రోమోను బ్రహ్మ పర్వతం అని కూడా పిలుస్తారు. సెమేరు నేషనల్ పార్క్‌లో మరెన్నో విశేషాలు ఉన్నాయి. అందులో ఒకటి మడకరిపుర జలపాతం. నిండా పచ్చదనం ఉన్న పర్వతాల నుంచి జాలువారే జలధారలను చూస్తూ ఎంతసేపైనా ఉండిపోవచ్చు.
సురబయ నుంచి సెమేరు నేషనల్ పార్క్ 110 కి.మీ దూరంలో ఉంటుంది.



జకార్త, కౌలాలంపూర్, సింగపూర్ నుంచి సురబయకు విమాన సర్వీసులు ఉన్నాయి. అక్కడి నుంచి ట్యాక్సీలో వెళ్లాలి.

**చిట్టి చిట్టి దీవుల్లో..**
ఇండోనేషియాలోని పాపువా రీజియన్‌లో ఉంటాయి రాజా అంపత్ దీవులు. సలావటి, మిసూ, బటాంట, వైజియో ద్వీపాలను కలిపి రాజా అంపత్ అంటారు. ఇదే ప్రాంతంలో పూపొదలను మరిపించే 600 చిట్టిపొట్టి ద్వీపాలు ఉన్నాయి. ఇక్కడ రిసార్ట్‌లు అద్భుతంగా ఉంటాయి. రకరకాల పక్షులకు ఈ దీవులు ఆలవాలం.
జకార్త నుంచి దక్షిణ పాపువా రీజియన్‌లోని సొరోంగ్ నగరానికి విమాన సర్వీసులు ఉన్నాయి. అక్కడి నుంచి రాజా అంపత్ దీవులకు మర పడవల్లో వెళ్లొచ్చు.

**ఇలా వెళ్లొచ్చు..**
హైదరాబాద్ నుంచి కౌలాలంపూర్, సింగపూర్ మీదుగా జకార్తాకు విమాన సర్వీసులు ఉన్నాయి. టికెట్ ధర రూ.9,500 నుంచి రూ.17,000 వరకు ఉంది. జకార్త నుంచి ఇండోనేషియాలోని ప్రధాన నగరాలన్నింటికీ విమాన సర్వీసులు నడుస్తాయి.
ఇండోనేషియా వెళ్లాలంటే వీసాతో పనిలేదు. జకార్తాలో దిగాక అనుమతి తీసుకోవచ్చు. 30 రోజులు ఉండొచ్చు. అయితే, పాస్‌పోర్ట్ గడువు కనీసం ఆరు నెలలు ఉండాలి. మన రూపాయి సుమారు 209 ఇండోనేషియా రూపియాలతో సమానం.

## వారాంతంలో.. అమరావతికి జోడు కొండవీడు



రెడ్డిరాజుల రాజసానికి చిహ్నం.. తెలుగు జాతి చారిత్రక సంపద కొండవీడు. కొండల నడుమ శత్రుదుర్భేద్యమైన కోట. లోనికి వెళ్తే అలరించే శిల్పకళ. గుంటూరు జిల్లా యడ్లపాడు మండలంలో ఉన్న కొండవీడు సౌందర్యం చూసొద్దామా!
పదమూడో శతాబ్దంలో అద్దంకి రాజధానిగా రెడ్డి రాజుల పాలన మొదలైంది. మైదాన ప్రాంతంలోని సామ్రాజ్యాన్ని కాపాడుకోవడం కష్టమని భావించిన రెడ్డి రాజులు కొండవీడు కొండల్లో నూతన రాజధానిని నిర్మించుకున్నారు. అద్భుతమైన కోటను నిర్మించి సాంస్కృతిక వేదికగా నిలబెట్టారు. ఆనాటి కోట వైభవాన్ని చూసి.. 'దేవతల అమరావతికి జోడు కొండవీడు' అని శ్రీనాథ కవిసార్వభౌముడు కీర్తించారు. రెడ్డి రాజుల తర్వాత ఎందరో ఈ కోటలో పాగా వేశారు.కొండవీడు కోట నిర్మాణం ఓ అద్భుతం. కొండపైకి వెళ్లడానికి మెట్ల మార్గం ఉంది. కోట చుట్టూ భారీ గోడలు, బురుజులు రాచఠీవీతో దర్శనమిస్తాయి. కోటలో 16 దేవాలయాలున్నాయి. కొండపై మూడు చెరువులు ఉన్నాయి. ఈ గొలుసుకట్టు చెరువులు ఆనాటి రాజుల ముందుచూపును తెలియజేస్తాయి. కొండ దిగువన రెడ్డి రాజుల అంతం కోసం నిర్మించిన కత్తుల బావిని చూడొచ్చు. సమీపంలో శతాబ్దాల నాటి గోపినాథ స్వామి దేవాలయం, దానికి ఎదురుగా శ్రీకృష్ణదేవరాయల విజయస్తూపం కనిపిస్తాయి. కొండవీడును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఘాట్‌రోడ్డు నిర్మిస్తున్నారు. రహదారి నిర్మాణం దాదాపు పూర్తయింది. కొండపై కాటేజీలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వారాంతాల్లో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు కొండవీడుకు వస్తుంటారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా కొండపై కలయ తిరుగుతారు.

**ఇలా చేరుకోవాలి**
గుంటూరు నుంచి కొండవీడు 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గుంటూరు నుంచి చిలకలూరిపేట వెళ్లే మార్గంలో బోయపాలెం అనే గ్రామం వస్తుంది. అక్కడికి 15 కిలోమీటర్ల దూరంలోని కోట గ్రామానికి ఆటోలో వెళ్లాలి. కోట నుంచి మెట్ల మార్గంలో కొండవీడుకు చేరుకోవచ్చు. ఘాట్ రోడ్డు మీదుగా వెళ్లాలంటే.. గుంటూరు నుంచి నరసరావుపేట వెళ్లే మార్గంలో ఫిరంగిపురం చేరుకోవాలి.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# వ్యాపారం

## హర్మూజ్ జలసంధి మూసివేత.. యుద్ధం వల్ల భారత్‌కు ఎంత నష్టం..?




పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ చమురు సరఫరాకు ముప్పు వాటిల్లింది. ఇరాన్ ప్రతీకార చర్యల నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా మూసేసింది. దీని ప్రభావం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద చమురు వినియోగదారు అయిన భారతదేశంపై ఎలా ఉండనుంది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం..అమెరికా ఉ ఇరాన్ ఉ ఇజ్రాయెల్ దేశాల మధ్య చెలరేగిన యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తోంది. మధ్యప్రాచ్యంలో సైనిక చర్యలు తీవ్రరూపం దాల్చడంతో ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన సముద్ర మార్గాలకు ముప్పు వాటిల్లింది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి, ఎర్ర సముద్రంలో నెలకొన్న అనిశ్చితి, భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్షంగా, తీవ్రంగా ప్రభావం చూపనుంది. ప్రపంచ సముద్రమార్గ చమురు వ్యాపారంలో దాదాపు 30 శాతం ఈ ఇరుకైన జలమార్గం గుండానే జరుగుతుంది. ప్రతిరోజూ 20 మిలియన్ బ్యారెళ్ల చమురు ఇక్కడ నుంచే ప్రయాణిస్తుంది. ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచ మార్కెట్లో చమురు సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది.

ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద చమురు వినియోగదారు అయిన భారత్, తన అవసరాల్లో 88 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడి ఉంది. మన దేశానికి అవసరమైన ముడి చమురులో సగం వరకు ఈ హర్మూజ్ జలసంధి ద్వారానే వస్తాయి. చమురు ధరల్లో ఒక్క డాలర్ పెరుగుదల, దేశ దిగుమతి బిల్లును దాదాపు 2 డాలర్లను బిలియన్లు పెంచుతుంది. ఒకవేళ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 130 డాలర్లకు చేరుకుంటే, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది రవాణా, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. రూపాయి విలువ కూడా పడిపోయే ప్రమాదం ఉంది. ఆసియా ఉ యూరప్ వాణిజ్యానికి కీలకమైన ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు షిప్పింగ్ ఖర్చులను పెంచుతున్నాయి. ఓడలు మార్గాలను మార్చుకోవాల్సి వస్తే సమయం, ఖర్చు రెండూ పెరుగుతాయి, ఇది ఎగుమతి, దిగుమతులపై భారం వేస్తుంది.ఈ సంక్షోభం వల్ల ఆసియా, యూరప్ దేశాలు నష్టపోతుండగా ఇంధన ఉత్పత్తిలో స్వయం సమృద్ధి కలిగి చమురును ఎగుమతి చేసే అమెరికా ప్రయోజనం పొందవచ్చు

## విమాన ప్రయాణికులకు బిగ్ అలర్ట్.. అటు వెళ్లే ఎయిర్ ఇండియా విమానాలన్నీ రద్దు!




మధ్యప్రాచ్యంలో తీవ్రమవుతున్న ఉద్రిక్తతల కారణంగా ఎయిర్ ఇండియా దుబాయ్, దోహా, రియాద్, టెల్ అవీవ్ సహా పలు ప్రాంతాలకు విమాన సేవలను నిలిపివేసింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇండిగో సైతం ప్రయాణ సలహా జారీ చేసింది. ప్రయాణానికి ముందు విమాన స్థితిని తనిఖీ చేసుకోవాలని సంస్థలు సూచించాయి.మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ విమాన రాకపోకలపై ప్రభావం పడింది. భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. దుబాయ్, దోహా, రియాద్, టెల్ అవీవ్ సహా మధ్యప్రాచ్యంలోని పలు గమ్యస్థానాలకు వెళ్లే అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చింది.ప్రాంతీయ ఉద్రిక్తతలకు కారణంగా ఇజ్రాయిల్ చేపట్టిన ఆపరేషన్ రోరింగ్ లయన్‌కు ఇరాన్ ప్రతిస్పందన ఇవ్వడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. కొన్ని దేశాలు తమ గగనతలాన్ని మూసివేయడంతో విమాన సేవలకు ఆటంకం ఏర్పడింది. ఫిబ్రవరి 28న టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ూ×139 మధ్యలోనే భారత్‌కు తిరిగి రావడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఎయిర్ ఇండియా తెలిపిన వివరాల ప్రకారం.. యుఎఈలోని దుబాయ్, అబుదాబి, సౌదీ అరేబియాలోని రియాద్, జెడ్డా, దమ్మామ్, ఖతార్‌లోని దోహా, ఒమన్‌లోని మస్కట్, ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ మార్గాల్లో సేవలు నిలిపివేశారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమకు అత్యున్నత ప్రాధాన్యత అని సంస్థ స్పష్టం చేసింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని పేర్కొంది.ఇక ఇండిగో కూడా ప్రయాణ సలహా జారీ చేసింది. ఇరాన్ మరియు గల్ఫ్ ప్రాంత పరిణామాలను తమ బృందం నిశితంగా గమనిస్తోందని, భద్రతా పరిస్థితుల ఆధారంగా విమాన కార్యకలాపాల్లో తక్షణ మార్పులు చేస్తామని తెలిపింది. ప్రయాణికులు బయలుదేరే ముందు తమ విమాన స్థితిని తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని ఎయిర్‌లైన్స్ సూచించాయి. మార్పులు జరిగితే రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు సమాచారం అందిస్తామని హామీ ఇచ్చాయి. ఈ ఉద్రిక్తతపై యూరోపియన్ దేశాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పలు దేశాలు తమ పౌరులకు మధ్యప్రాచ్య ప్రయాణాలపై హెచ్చరికలు జారీ చేశాయి. పరిస్థితి మరింత ఎలా మారుతుందన్న దానిపై ప్రపంచవ్యాప్తంగా నిశితంగా గమనిస్తున్నారు.

# క్రీడలు

## ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం.. టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ 'ప్లాన్ బి'.. అదేంటంటే?




ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుతం భారత్, శ్రీలంక వేదికగా విజయవంతంగా కొనసాగుతోంది. అయితే ప్రపంచ రాజకీయ పరిణామాలు క్రీడలపై కూడా ప్రభావం చూపగలవన్న విషయం మరోసారి స్పష్టమైంది. ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం.. టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ 'ప్లాన్ బి'.. అదేంటంటే?

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఐసీసీ (×జజ) కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా, ఇజ్రాయెల్ శనివారం ఇరాన్‌పై భారీ దాడులు ప్రారంభించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ప్రజలను తమ భవితవ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.

ఈ పరిణామాల నేపథ్యంలో టీ20 వరల్డ్ కప్ 2026లో పాల్గొంటున్న ఆటగాళ్లు, అధికారులు తిరిగి స్వదేశాలకు వెళ్లే ప్రయాణాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రత్యామ్నాయ విమాన ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.ఐసీసీ శనివారం విడుదల చేసిన ప్రకటన మేరకు.. "మధ్యప్రాచ్యంలో మారుతున్న పరిస్థితులను మేం సమగ్రంగా పరిశీలిస్తున్నాం. ప్రస్తుతం భారత్, శ్రీలంకలో జరుగుతున్న ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026కు సంబంధించిన ఆటగాళ్లు, సిబ్బంది, అధికారులు, ఇతర భాగస్వాముల ప్రయాణ, లాజిస్టిక్స్, భద్రత కోసం పూర్తి స్థాయి కాంటిజెన్సీ ప్లాన్‌ను అమలు చేశాం" అని పేర్కొంది. అంటే అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు ఏర్పాటు చేసే విధంగా 'ప్లాన్ బి' సిద్ధంగా ఉంచింది.మధ్యప్రాచ్య గగనతలం మీదుగా అనేక అంతర్జాతీయ విమానాలు ప్రయాణిస్తుంటాయి. ఇరాన్ పరిసరాల్లో ఉద్రిక్తతలు పెరిగితే విమాన మార్గాల్లో మార్పులు రావచ్చు. దీని వల్ల ఆటగాళ్లు, జట్టు అధికారులు, బ్రాడ్‌కాస్ట్ సిబ్బంది ప్రయాణాలపై ప్రభావం ఉండే అవకాశం ఉంది.అయితే టోర్నమెంట్ నిర్వహణపై ఇప్పటివరకు ఎలాంటి మార్పులు లేవని తెలుస్తోంది. మ్యాచ్‌లు షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతున్నాయి.ఐసీసీ మేరకు పాల్గొనే అన్ని వర్గాల భద్రతే తమ మొదటి ప్రాధాన్యం అంటూ ప్రకటించింది. పరిస్థితులు ఎలా మారినా, ముందస్తు ప్రణాళికలతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపింది.

## టోర్నీ నుంచి పాకిస్థాన్ ఔటౌ గ్రూప్ 2 నుంచి సెమీస్ చేరిన న్యూజిలాండ్, ఇంగ్లాండ్










టి20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ ప్రయాణం ఇక్కడితో ముగిసింది. కీలక దశలో వచ్చిన పరాజయాలతో పాటు నెట్ రన్‌రేట్ లెక్కల్లో వెనుకబడటం వల్ల గ్రూప్ 2 నుంచి సెమీఫైనల్‌కు చేరే అవకాశం కోల్పోయింది. టోర్నీ నుంచి పాకిస్థాన్ ఔటౌ గ్రూప్ 2 నుంచి సెమీస్ చేరిన న్యూజిలాండ్, ఇంగ్లాండ్

2026: టి20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ ప్రయాణం ఇక్కడితో ముగిసింది. కీలక దశలో వచ్చిన పరాజయాలతో పాటు నెట్ రన్‌రేట్ లెక్కల్లో వెనుకబడటం వల్ల గ్రూప్ 2 నుంచి సెమీఫైనల్‌కు చేరే అవకాశం కోల్పోయింది. చివరి మ్యాచ్ లో 5 పరుగుల తేడాతో శ్రీలంకపై విజయం సాధించి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

గ్రూప్ 2 నుంచి న్యూజిలాండ్ (చీవష్మ ఘశ్రీఖఅస అఫ్ఇశీఖశ్రీ ఎతీఱఎనెవ్ ఘుఎ), ఇంగ్లాండ్ (జుఅస్త్రశ్రీఖఅస ఎతీఱఎనెవ్ ఘుఎ) జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. పాకిస్థాన్‌కు చివరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ సమీకరణం సాధ్యం కాలేదు.

ఎక్కడ తప్పిపోయింది?

ఈ టోర్నీలో పాకిస్థాన్ ప్రదర్శన అస్థిరంగా సాగింది. కొన్ని మ్యాచ్‌ల్లో మెరుపులు మెరిపించినా, కీలక సందర్భాల్లో ఒత్తిడిని జయించలేకపోయింది. ముఖ్యంగా నెట్ రన్‌రేట్ పరంగా వెనుకబడటం పెద్ద దెబ్బ అయ్యింది.

**భారత్, వెస్టిండీస్ మ్యాచ్ రద్దయితే సెమీఫైనల్ టికెట్ ఎవరికీ?**

బ్యాటింగ్ విభాగంలో కొన్ని ఇన్నింగ్స్‌లు బలంగా కనిపించినా, బౌలింగ్‌లో నిరంతరత లేకపోవడం జట్టుకు ఇబ్బందిగా మారింది. ఫీల్డింగ్ లోపాలు కూడా ప్రభావం చూపించాయి.

న్యూజిలాండ్, ఇంగ్లాండ్ స్థిర ప్రదర్శన..

ఇదే సమయంలో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లు స్థిరంగా ఆడుతూ కీలక మ్యాచ్‌ల్లో విజయాలు సాధించాయి. గ్రూప్ దశలో కీలక సందర్భాల్లో పాయింట్లు సొంతం చేసుకుని, మంచి నెట్ రన్‌రేట్‌తో సెమీస్ టికెట్ దక్కించుకున్నాయి.

ఇంగ్లాండ్ ఆగ్రెసివ్ బ్యాటింగ్‌తో మెరిపిస్తే, న్యూజిలాండ్ సమతుల్య ఆటతో ముందంజ వేసింది.

పాకిస్థాన్‌కు ముందున్న సవాళ్లు..

ఈ టోర్నీ తర్వాత పాకిస్థాన్ జట్టులో మార్పులు సంభవించే అవకాశముంది. జట్టు కాంబినేషన్, కెప్టెన్సీ, యువ ఆటగాళ్లకు అవకాశాలపై చర్చలు మొదలయ్యే సూచనలు ఉన్నాయి.టి20 వరల్డ్ కప్ నుంచి నిష్క్రమణ పాకిస్థాన్ అభిమానులకు నిరాశ కలిగించినా, క్రికెట్‌లో పునరాగమనం ఎప్పుడూ సాధ్యమే. వచ్చే టోర్నీల్లో బలంగా తిరిగి రావడమే ఇప్పుడు వారి లక్ష్యం

# ఇంత ఎలా సాధ్యం మందాకిని



ఇంత ఎలా సాధ్యం మందాకిని మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా గురించి ఈ మధ్య కాలంలో రెగ్యులర్‌గా మీడియాలో వార్తలు వస్తున్నాయి.మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా గురించి ఈ మధ్య కాలంలో రెగ్యులర్‌గా మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాజాగా మరోసారి ఈమె గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఇంతకు ముందు హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ, సిరీస్‌ల్లో నటించిన ప్రియాంక చోప్రా ఇటీవల బాలీవుడ్ సినిమాలకు ఓకే చెప్పింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఇండియాలో ప్రియాంక చోప్రా ఎక్కువగా కనిపిస్తుంది అంటూ ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈమె ఒక ఈవెంట్‌లో పాల్గొంది. ఆ సమయంలో ధరించిన ఔట్ ఫిట్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ప్రియాంక చోప్రా అందం గురించి ఎప్పటికప్పుడు మాట్లాడుకోవడం చాలా కామన్ విషయం, అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు బాలీవుడ్ హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా... తమిళన్ అనే తమిళ సినిమాతో 2002లో ఇండస్ట్రీకి పరిచయం అయిన ప్రియాంక చోప్రా చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అక్కడ భారీ విజయాలను దక్కించుకోవడంతో టాప్ స్టార్ హీరోయిన్‌గా మారింది. 2003లో వచ్చిన హిందీ మూవీ ది హీరో : లవ్ స్టోరీ ఆఫ్ ఎ స్పై తో ప్రియాంక చోప్రా బాలీవుడ్ వారికి దగ్గర అయింది. ఆ సినిమాలో ప్రియాంక చోప్రా నటన సైతం ఆకట్టుకుంది. 2008లో ప్రియాంక చోప్రా చేసిన ఫ్యాషన్ మూవీ పాత్రకు గాను ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను సొంతం చేసుకుంది.

# మన స్టార్లు 40 నుంచి 45 వైపు.. అప్పటికి పాన్ వరల్డ్ చిక్కుతుందా?



మన స్టార్లు 40 నుంచి 45 వైపు.. అప్పటికి పాన్ వరల్డ్ చిక్కుతుందా? వయస్సు అనేది కేవలం అంకె మాత్రమే అని భారతదేశంలోని స్టార్లు ఇప్పటికే నిరూపించారు. మన స్టార్లకు 40 ఏళ్లు దాటాకే నిజమైన పాన్ ఇండియా సక్సెస్ లభించింది. పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను శాసిస్తున్న సౌతిండియా టాప్ స్టార్లు ఇప్పుడు 40 ప్లస్ (ఏజ్) క్లబ్‌లో అత్యంత శక్తివంతంగా కొనసాగుతున్నారు. అయితే మరో ఐదేళ్లలో వీరి వయస్సు, భవిష్యత్ ప్రయాణం ఎలా ఉండబోతోందో ఒక విశ్లేషణాత్మక కథనం పరిశీలిస్తే... ప్రస్తుతం భారతీయ సినిమా మార్కెట్‌ను తమ భుజాలపై మోస్తున్న టాప్ హీరోలంతా 40 ఏళ్ల మైలురాయిని దాటేశారు. వీరిలో కొందరు 50కి చేరువలో ఉండగా.. మరికొందరు ఇప్పుడే 40లోకి అడుగుపెట్టారు. వీరంతా తమ కెరీర్‌లో సుమారు 20 ఏళ్ల అనుభవాన్ని గడించి ఇప్పుడు –పీక్ స్టేజ్–లో ఉన్నారు. మరో ఐదేళ్లలో వీరి స్థానం, ఎనర్జీ లెవెల్స్ లో చాలా మార్పులు చోటు చేసుకుంటాయనడంలో సందేహం లేదు. చాశ్రీంశీ =ఝుం – ఎవరి రూట్లోకి ఎవరొచ్చినట్లు? చాంజవతీఅంవఎవత్ మహేష్ బాబు (50): 1999లో –రాజకుమారుడు– చిత్రంతో హీరోగా పరిచయమై 27 ఏళ్లుగా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ప్రస్తుతం మహేష్ వయసు 50. ఈ ఏజ్ లోను ఎంతో ఎనర్జిటిక్ గా రాజమౌళితో భారీ యాక్షన్ అడ్వెంచర్ తో గ్లోబల్ స్టార్‌గా ఎదిగేందుకు సిద్ధమయ్యారు. మరో ఐదేళ్లు గడిస్తే 2030లోకి కాలం మారుతుంది. అప్పటికి 55 ఏళ్ల వయస్సులోనూ ఆయన తన ఫిజిక్‌తో కుర్ర హీరోలకు పోటీనిస్తూనే ఉంటారు. సూపర్ స్టార్ కృష్ణ తన 70ల ఏజ్ వరకూ కూడా స్టార్ హీరోగా తన అసమానమైన ఎనర్జీతో అలరించారు. అదే బాటలో మహేష్ కూడా ప్రయాణిస్తారని అంచనా. వారణాసి మొదలు మహేష్ మరో కొత్త ఇన్నింగ్స్ ని ప్రపంచ మార్కెట్లో చూపించబోతున్నారు. హీటెక్కిస్తోన్న సంక్రాంతి టైటిల్స్! ప్రభాస్ (46): 2002లో –ఈశ్వర్–తో మొదలైన ప్రయాణం 24 ఏళ్లు పూర్తి చేసుకుంది. 46 వయసులో ప్రభాస్ అదరగొడుతున్నాడు. అతడి ఎనర్జీ లెవల్స్ పీక్స్ లో ఎలివేట్ అవుతున్నాయి. ఒడ్డు పొడుగు భుజబలం కండబలంలో ప్రభాస్ కి ఎదురే లేదు! అని నిరూపణ అవుతోంది. –బాహుబలి–తో ఇండియాలోనే మొట్టమొదటి పాన్ ఇండియా స్టార్‌గా, తొలి 1000 కోట్ల క్లబ్ హీరోగా అవతరించారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ తో కల్కి 2898 ఏడితో మరో లెవల్ చూపించబోతున్నాడు. 50 ఏళ్లు దాటినా ఆయన మాస్ ఇమేజ్, కటౌట్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తూనే ఉంటుంది. చాశ్రీంశీ =ఝుం – దేవుడి బట్టల్లో ఉంటే అలా అడుగుతారా?.. రేణు దేశాయ్ ఫైర్ అల్లు అర్జున్ (43): 2003లో –గంగోత్రి–తో ఎంట్రీ ఇచ్చి 23 ఏళ్లుగా స్టార్ గా రాణిస్తున్నారు. –పుష్ప–తో నేషనల్ సెన్సేషన్‌గా మారారు. మరో ఐదేళ్లలో 48 ఏళ్ల వయస్సులోనూ ఆయన డ్యాన్స్, ఎనర్జీ తగ్గే ప్రసక్తే లేదని ఆయన లైనప్ చూస్తే అర్థమవుతుంది. అతడు పుష్ప 2 తో 1000 కోట్ల క్లబ్ హీరోగా సత్తా చాటాడు. ప్రభాస్ తర్వాత ప్రామిస్సింగ్ పాన్ ఇండియన్ హీరోలలో ఒకరిగా అల్లు అర్జున్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. తదుపరి అట్లీ దర్శకత్వంలోని భారీ సైఫై ఫాంటసీ చిత్రంతో తన స్థాయిని మరో లెవల్ కి తీసుకెళ్లబోతున్నారు. మరో ఐదేళ్లలో బన్ని స్థాయిని ఒక హాలీవుడ్ స్టార్ కి తక్కువగా చూడలేమని అభిమానులు బలంగా నమ్ముతున్నారు.డ్రాగన్ టీమ్ ప్లాన్ మామూలుగా లేదుగా! జూనియర్ ఎన్టీఆర్ (42): 2001లో –నిన్ను చూడాలని–తో మొదలై 25 ఏళ్లుగా –మ్యాన్ ఆఫ్ మాసెస్–గా కొనసాగుతున్నారు. దేవరతో గ్లోబల్ క్రేజ్ సంపాదించారు. మరో ఐదేళ్లలో అతడి వయసు 47. ఆ వయస్సులోనూ ఆయన నటన... డైలాగ్ డెలివరీ పాన్ ఇండియా మార్కెట్‌ను శాసిస్తాయి. డ్యాన్సుల్లో అతడు కింగ్ అని నిరూపించాడు. పాన్ ఇండియా స్టార్ గా తన స్థాయిని మరింత పెంచుకునేందుకు ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ చిత్రంలో నటిస్తున్నాడు. ఇది పాన్ వరల్డ్ లో సంచలనాలు సృష్టిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రభాస్, అల్లు అర్జున్, చరణ్ తరహాలోనే 1000 కోట్ల క్లబ్ హీరోగా ఎన్టీఆర్ తన స్థాయిని మరో రేంజుకు తీసుకెళ్లబోతున్నాడు. రామ్ చరణ్ & యష్ (40): వీరిద్దరూ ఇప్పుడే 40లోకి అడుగుపెట్టారు. చరణ్ 19 ఏళ్లుగా, యష్ 18 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నారు. మరో ఐదేళ్లు వీరికి అత్యంత కీలకం. 45 ఏళ్ల వయస్సులో వీరు తమ కెరీర్ ప్రైమ్ టైమ్‌లో ఉంటారు. చిరుత చిత్రంతో కెరీర్ ప్రారంభించిన రామ్ చరణ్ రంగస్థలం, ధృవ చిత్రాలతో తనలోని పూర్తి స్థాయి నటుడిని బయటకు తీసారు. అభినయంలో తండ్రిని మించిన తనయుడిగా నిరూపించారు. ఆర్.ఆర్.ఆర్ తో చరణ్ 1000 కోట్ల క్లబ్ హీరో అయ్యాడు. చరణ్ ప్రస్తుతం –పెద్ది– చిత్రంలో నటిస్తున్నారు. భారతదేశంలోని టాప్ నాచ్ పాన్ ఇండియా స్టార్లలో ఒకరిగా సత్తా చాటుతున్నారు. ఇక కేజీఎఫ్, కేజీఎఫ్ 2 చిత్రాలతో రాకింగ్ స్టార్ యష్ భారతదేశంలోని ప్రామిస్సింగ్ స్టార్లలో ఒకరిగా ఎదిగారు. ప్రస్తుతం రామాయణం, టాక్సిక్ లాంటి చిత్రాలతో అతడు మరో స్థాయిని టచ్ చేయబోతున్నాడు. 45 ఏళ్ల వయసులో చరణ్, యష్ స్థాయి ఎలా ఉండబోతోందో అభిమానులు ఎవరికి వారు ఇమాజినేషన్ లో ఉన్నారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? మరో ఐదేళ్లలో మహేష్, ప్రభాస్ 50 క్రాస్ చేసినా.. చరణ్, ఎన్టీఆర్, యష్ 45లలో ఉన్నా.. వీరి ఎనర్జీ తగ్గే అవకాశం తక్కువ. భవిష్యత్ అంతా టెక్నాలజీ మయం. ప్రస్తుత కాలంలో యాంటీ ఏజింగ్ టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్ సహాయంతో హీరోలను వెండితెరపై ఎనర్జిటిక్‌గా చూపించడం సులభం. ఈ హీరోలంతా ఇప్పుడు వయస్సుతో సంబంధం లేని లార్జర్ దన్ లైఫ్ కథలను (కల్కి 2898 ఏడి, ఆర్.ఆర్.ఆర్, వారణాసి, డ్రాగన్ వంటివి) ఎంచుకుంటున్నారు. నేటి హీరోలు తమ డైట్, ఫిట్‌నెస్ విషయంలో చాలా కఠినంగా ఉంటున్నారు. హాలీవుడ్ హీరోలు టామ్ క్రూజ్ (60+), బాలీవుడ్ సూపర్ స్టార్ లు షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ తరహాలోనే ఏజ్ లెస్ గా మన స్టార్లు కూడా 50 ప్లస్‌లోనూ యాక్షన్ సీక్వెన్స్‌లు చేస్తూనే ఉంటారు. మన టాప్ 6 హీరోలు పాన్ వరల్డ్ ని ఏలడమే ధ్యేయంగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. వయస్సు అనేది కేవలం అంకె మాత్రమే అని భారతదేశంలోని స్టార్లు ఇప్పటికే నిరూపించారు. మన స్టార్లకు 40 ఏళ్లు దాటాకే నిజమైన పాన్ ఇండియా సక్సెస్ లభించింది. కాబట్టి మరో ఐదేళ్ల తర్వాత కూడా వీరు పాన్ ఇండియాని ఏలడమే గాక పాన్ వరల్డ్ కి తమ రేంజును విస్తరిస్తారని అంచనా వేస్తున్నారు. కాలమే వీరు సృష్టించే కొత్త రికార్డులకు సాక్ష్యంగా నిలుస్తుంది.

# ఎర్ర చీరలో ఆకట్టుకుంటున్న రుక్మిణీ..



ఎర్ర చీరలో ఆకట్టుకుంటున్న రుక్మిణీ.. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో కుర్రాళ్ల గుండెల్లో అలజడి సృష్టించిన కన్నడ కస్తూరి రుక్మిణి వసంత్, ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది.'సప్త సాగరాలు దాటి' సినిమాతో కుర్రాళ్ల గుండెల్లో అలజడి సృష్టించిన కన్నడ కస్తూరి రుక్మిణి వసంత్, ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. పద్ధతైన చీరకట్టులో, పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూనే తన కళ్లతో మాయ చేసే ఈ బ్యూటీ, తాజాగా ఎర్ర చీరలో మెరిసిపోతూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. కేవలం అందంతోనే కాదు, అద్భుతమైన నటనతో సౌత్ ఇండియాలోనే క్రేజీ హీరోయిన్‌గా మారిపోయిన రుక్మిణి వసంత్ లేటెస్ట్ ఫోటోషూట్ విశేషాలు మీకోసం. ఎర్ర చీరలో మెరిసిపోతున్న 'సప్త సాగరాల' సుందరి: సోషల్ మీడియాలో రుక్మిణి వసంత్ షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు నెటిజన్ల మనసు దోచుకుంటున్నాయి. ముఖ్యంగా రెడ్ చీరలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే 'అందానికి నిలువెత్తు రూపం'లా అనిపిస్తోంది. ఇక అచ్చమైన సాంప్రదాయ కట్టులో, మినిమమ్ మేకప్‌తో ఆమె పంచుకున్న ఈ ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 'బీర్బల్' సినిమాతో మొదలైన ఆమె ప్రయాణం, నేడు సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టింది. ఒక్క ఫోటోతోనే ఇంటర్నెట్‌ను షేక్ చేయడం ఈ వయ్యారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది.– హీటెక్కిస్తోన్న సంక్రాంతి టైటిల్స్! కన్నడ నుంచి టాలీవుడ్ దాకా.. తిరుగులేని క్రేజ్!: రుక్మిణి వసంత్ అంటే టక్కున గుర్తుకు వచ్చేది 'సప్త సాగరాలు దాటి' సినిమా. ఈ చిత్రంలో తన నటనతో తెలుగు ప్రేక్షకులను కూడా మాయ చేసింది. మొదటి సినిమాతోనే హిందీలో అప్ స్టైర్స్ వంటి చిత్రాల్లో అవకాశం దక్కించుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. కన్నడలో శ్రీమురళి సరసన 'భఘీర' చిత్రంలో నటించి మెప్పించడమే కాకుండా, తెలుగులో నిఖిల్ సరసన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తన సహజ సిద్ధమైన నటన, గ్లామర్‌తో వరుస ఆఫర్లను సొంతం చేసుకుంటూ స్టార్ ఇమేజ్ వైపు దూసుకుపోతోంది.

# జై హనుమాన్ తో ప్రశాంత్ వర్మ ముందున్న కొత్త పరీక్ష!

2024 సంక్రాంతి రేసు లో చిన్న సినిమాగా వచ్చిన హను మాన్ ఎంత పెద్ద సక్సెస్‌ను అందుకుందో తెలిసిందే. హను మాన్ రిలీజ్ తర్వాత డైరెక్టర్ ప్రశాంత్ వర్మ పేరుతో పాటూ తేజ సజ్జ పేరు కూడా పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోయింది. చిన్న బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్, డివోషనల్ ఎమోషన్, సూపర్ హీరో ఎలిమెంట్స్ వల్ల ఊహించని కలెక్షన్లను అందుకుంది. హనుమాన్ సినిమా బాగా సక్సెస్ అవడంతో ఆ సినిమాకు సీక్వెల్ గా రానున్న జై హనుమాన్ పై అంచనాలు భారీగా ఉండటం సహజం. చాశ్రీంశీ =ఝుం – ఎవరి రూట్లోకి ఎవరొచ్చినట్లు? చాంజవతీఅంవఎవత్ రిషబ్ రూపంలో తోడైన స్టార్ పవర్ జై హనుమాన్ ఆ అంచనాలకు తగ్గట్టే భారీగా తెరకెక్కుతుందని అందరూ భావిస్తున్నారు. దానికి కారణం సినిమా మార్కెట్ తో పాటూ మూవీకి రిషబ్ శెట్టి రూపంలో స్టార్ పవర్ కూడా తోడైంది. ఈ క్రమంలో జై హనుమాన్ బడ్జెట్ ను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బడ్జెట్ భారీగా పెరిగితే, సినిమాకు భారీ ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగినా లాభాలు క్షీణించే ప్రమాదముంది. దానికి తోడు సినిమా బిజినెస్ ఎప్పుడూ కలెక్షన్లపైనే ఆధారపడదు. పెట్టుబడి, కలెక్షన్లు కూడా కీలక పాత్ర వహిస్తాయి. హనుమాన్ సక్సెస్ తో పాటూ జై హనుమాన్ కు ఉన్న క్రేజ్ వల్ల ఈ సినిమాకు భారీ బిజినెస్ జరిగే అవకాశమైతే ఉంది. కానీ బిజినెస్ జరుగుతుందిలే అని ఖర్చుల్ని కూడా భారీగా పెంచితే నిర్మాతల మార్జిన్లు బాగా తగ్గిపోయే ఛాన్సుంది. చాశ్రీంశీ =ఝుం – హీటెక్కిస్తోన్న సంక్రాంతి టైటిల్స్! తక్కువ బడ్జెట్ తోనే అద్భుతాలు చేసిన ప్రశాంత్ వర్మ ఏదైనా భారీ బడ్జెట్ సినిమా తెరకెక్కుతుందంటే అందులో సగం బడ్జెట్ వీఎఫ్ఎక్స్, సెట్ వర్క్స్, రెమ్యూనరేషన్లకే సరిపోతుంది. కంటెంట్



స్ట్రాంగ్ గా ఉన్నప్పుడే ఖర్చు ఎంతైనా న్యాయబద్ధమవుతుంది కానీ అలా లేకపోతే ఎంత పెద్ద సినిమా అయినా ఫలితం నిరాశ కలిగించే అవకాశముంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ ను తగ్గించాల్సిన బాధ్యత డైరెక్టర్ పైనే ఉంది. ప్రశాంత్ వర్మ అనుకోవాలే కానీ అదేమీ పెద్ద పని కాదు. ఎందుకంటే తక్కువ బడ్జెట్ లోనే హనుమాన్ సినిమాను కాస్త టైమ్ ఎక్కువ తీసుకున్నప్పటికీ చాలా గ్రాండ్ గా, విజువల్ వండర్ గా ప్రెజెంట్ చేయగలిగారు. ఇప్పుడు జై హనుమాన్ విషయంలో కూడా అంతే ప్లానింగ్ గా ముందుకెళ్తే ఈ సినిమాతో కూడా ప్రశాంత్ వర్మ మరోసారి అందరినీ ఆశ్చర్యపరచొచ్చు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.